01ATP25F_01ATP25F.qxd 25-03-2026 PM 11:05 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 26 మార్చి 2026 పేజీలు : 04

సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ

ఆర్డిటి సంస్థను గతంలో పట్టించుకోకుండా జగన్మోహన్ రెడ్డి నిన్నటి రోజు ట్విట్ చేయడం హాస్యాస్పదంగా ఉంది .. ఎమ్మెల్యే రాజు

ప్రజలతో కలిసి ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు.

మడకశిర టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ఆర్డీటీ కి ఎఫ్.సీ.ఆర్.ఏ అకౌంట్ ను కేంద్ర ప్రభుత్వం రెన్యూవల్ చేసేవిధంగా ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రివర్యులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ మడకశిర పట్టణంలో భారీ కృతజ్ఞతా ర్యాలీ బుధవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సారథ్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. థ్యాంక్యూ సీఎం చంద్రబాబు థ్యాంక్యూ నారా లోకేష్ అన్న అంటూ ప్లకార్డులు చేతబట్టి మడకశిర పుర వీధుల్లో కాలినడకన ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి లతో మహిళలు,నాయకులు,ప్రజలతో కలిసి ర్యాలీ చేపట్టారు. మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నుండి మహాత్మా జ్యోతిబాపూలే సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డ్ మెంబర్, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ: యువమంత్రివర్యులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహించినప్పుడు, అనంతపురం వచ్చిన సందర్భంలో ఆర్డీటీ సంస్థను పరిశీలించారు. ఆర్డీటీ ఎదుర్కొంటున్న సమస్యలను సంస్థ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కి కూడా ఉమ్మడి అనంతపురం టీడీపీ ఎమ్మెల్యేలంతా పలుమార్లు విజ్ఞప్తి పత్రాలు ఇవ్వడం జరిగింది అన్నారు. అసెంబ్లీలో సమస్యపై చర్చించడం వంటి చర్యలు తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్ లు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని నరేంద్ర మోడీ , కేంద్ర హోంశాఖ

మిగతా 3 లో...

సామాన్యుడికి చుక్కలు..పక్కదారిలో పరుగులు

- పర్యవేక్షణ పూజ్యం..పక్కదారి తథ్యం..! - అడ్డదారిలో అమ్మేసుకుంటున్న డీలర్లు, డెలివరీ సిబ్బంది
- వాణిజ్య సిలిండర్లు లేక కుదేలవుతున్న చిరువ్యాపారులు

సిలిండర్ల కోసం చుక్కలు చూస్తున్న సామాన్యులు,పక్కదారి పడుతున్న సిలిండర్ల పంపిణీ,హోటళ్లలో వాణిజ్య సిలిండర్ల స్థానంలో గృహ వినియోగ సిలిండర్లు

యాడికి(తాడిపత్రి), మార్చి 25, ప్రభాతవార్తః

ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఏర్పడిన గ్యాస్ కొరత సామాన్యులకు చుక్కలు చూపిస్తోంటే అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది.పంపిణీ కేంద్రాల వద్ద వినియోగదారులు పడిగాపులు కాస్తుంటే వారికి రావాల్సిన సిలిండర్లు పక్కదారి లో పరుగులు పెడుతున్నాయి. అధికారులేమో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని చెబుతుంటే పంపిణీ కేంద్రాల వద్ద వినియోగ దారులు మండే ఎండను కూడా లెక్కచేయకుండా ఎదురు మూడాల్సివ స్తోంది. కాసులకు కక్కుర్తి పడుతున్న డీలర్లు, డెలివరీ సిబ్బంది రవాణా మార్గమధ్యంలోనే చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వీటిపై నిఘా ఉంచాల్సిన పౌరసరఫరాల శాఖ హోటళ్లు, చిరు వ్యాపారులపై కొరడా ఝుళిపిస్తోంది. నిలిచిపోయి న వాణిజ్య సిలిండర్ల సరఫరా, గృహ వినియోగ సిలిండర్లపై నిషేధం వెరసి చిరు వ్యాపారులు కుదేలవుతున్నారు. యాడికిలో రెండు, మూడు వందల మంది చెమటలు కక్కుతూ సిలిండర్ల కోసం ఎదురు చూస్తుంటే..వాహనాల్లో వస్తున్న సిలిండర్లను మధ్యలోనే దారి మళ్లించి..అరొకర సిలిండర్లను తెచ్చి వినియోగదారుల్లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నా పౌరసరఫరాల శాఖ చోద్యం చూస్తోందని పలువురు బాధితులు వాపోతున్నారు. యాడికి మండలంలో గ్యాస్ కష్టాలు తగ్గుముఖం పట్టడం లేదు. డిమాండుకు తగ్గట్లు సరఫరా లేకపోవడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

పర్యవేక్షణ మృగ్యం..పక్కదారి తథ్యం..!

యాడికి, రాయలచెరువు తదితర ప్రాంతాల్లో పదుల సంఖ్యలో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు మూతపడుతుండటంతో జీవనోపాధి కోల్పోతున్నా రు. ఇదే సమయంలో ఏజెన్సీ నిర్వాహకులు, సరఫరా సిబ్బంది గృహ వినియోగ సిలిండర్లను అడ్డదారికి మళ్లిస్తున్నారు. గ్యాస్ సరఫరా తగ్గడంతో సిలిండర్లను నల్లబజారులో ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. ఒక్కో వాణిజ్య సిలిండరు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు, గృహ సిలిండరు రూ.1,500 నుంచి 1,800 లు వరకు నల్లబజారులో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఏజెన్సీ నిర్వాహకులే బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కొద్ది రోజులు ఓ ఏజెన్సీ గ్రామీణప్రాంతాల్లో సరఫరా నిలిపివేయడంతో 15-20 కిలోమీటర్ల దూరం నుంచి గుత్తిలోని గోదాముపద్దకు వెళ్లి సిలిండరు తీసుకొని పోవాల్సి వచ్చింది. వాస్తవానికి గ్యాస్ బుక్ అయిన రెండు రోజుల్లోగా సిలిండరు అందజేయాల్సి ఉంటుంది. కానీ ఇది ఎక్కడా అమలు జరగడం లేదు. గుత్తి నుంచి యాడికికి ప్రతి రోజు రెండు చిన్న వాహనాల్లో గృహ వినియోగ సిలిండర్లు 100 వరకు రావాల్సి ఉండగా 220 వరకు గృహ వినియోగ సిలిండర్లు రవాణా చేస్తున్నారు.ఇక్కడ పోలీసు బందోబస్తు మధ్య సిలిండరన్ల పంపిణీ జరుగుతుంటోంది. వినియోగదారులు సిలిండర్ల కోసం ఆతృతతో ఎదురుచూస్తూ చిన్నపాటి యుద్ధ మే చేయాల్సి వస్తోంది. ఇక్కడికి వచ్చే వాహనాల్లో ని గృహ వినియోగ సిలిండర్లను సిబ్బంది మధ్యలోనే దారి మళ్లిస్తూ సొమ్ము చేసుకుంటున్నా రు. దారి మధ్యలోనే ఒక్కో సిలిండరును రూ. 1,800 లకు విక్రయిస్తూ అసలైన వినియోగదా రులకు చుక్కలు చూపిస్తున్నారు. యాడికి మండలంలో భారత్ గ్యాస్ వినియోగదారులు 11,500 కు పైగా ఉన్నారు. వీటిలో సత్యదేవ్ ఏజెన్సీ 10 వేలు, మదీనా ఏజెన్సీ 1,500 వరకు సిలిండర్లు సరఫరా చేస్తుంటారు. వాణిజ్య సిలిండర్లు పూర్తిగా సరఫరా నిలిచిపోవడంతో వాటి స్థానంలో గృహ వినియోగ సిలిండర్లను రూ.1,800 లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.వాణిజ్య సిలిండర్ల స్థానంలో గృహ వినియోగ సిలిండర్లను అడ్డదారిలో మళ్లిస్తుండటంతో అసలైన వినియోగ దారులకు అవస్థలు తప్పడం లేదు.

చిరు వ్యాపారులు కుదేలు..!

రాయలచెరువులోని ఓ సమోసా తయారీ కేంద్రంలో కొన్ని రోజుల క్రితం వరకు మూడు రోజులకు ఒక వాణిజ్య సిలిండరును వినియోగించే వారు. గ్యాస్ కొరత కారణంగా కట్టెల పొయ్యి వాడుతున్నారు. చిన్న అవసరాలకు కూడా ఈ కట్టెల పొయ్యినే వాడుతున్నారు. రూ. 2,150 లది బ్లాక్‌మార్కెట్‌లో రూ.4 వేలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని యజమాని సురేష్ వాపోతున్నాడు.ఇకడపు చేతపట్టుకొని దూర ప్రాంతంనుంచి ఇక్కడికి వచ్చి ఉపాధి పొందుతున మరో తోపుడుబండి యజమాని వాణిజ్య సిలిండరు అందకపోవడంతో జీవనోపాధిని కోల్పోలేక కట్టెల పొయ్యి మీద కట్‌లెట్ తయారు చేసి విక్రయిస్తున్నాడు. ఇంటిలోని గృహ సిలిండరు వాడుకుందామంటే అధికారుల దాడులు, వాణిజ్య సిలిండర్లు అందుబాటులో లేవు. ఇక చేసేది లేక కుటుంబ పోషణకోసం ఇలాకట్టెలను ఆశ్రయించాల్సి వస్తోందని అతను వాపోతున్నాడు.ఒక పద్ధతిలో అవసరమైన వినియోగదారులందరికీ సిలిండర్లను అందిస్తామని, సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని చెబుతున్న అధికారులు నల్లబజారుకు మళ్లిస్తున్న

మిగతా 4 లో...

నేతల్లో ఆశలు రేకెత్తిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన

- టిడిపి, వైసిపి అభ్యర్థుల్లో ఉత్సాహం - వచ్చే 2026 ఎన్నికల్లోనే కొత్త నియోజకవర్గాలు
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు లోక్ సభ, 20 అసెంబ్లీ స్థానాలు - సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్..టెన్షన్..

అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో

శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమాన్ని 50 శాతానికి పెంచాలని 2029 ఎన్నికల్లో కొత్త నియోజకవర్గా ల ప్రక్రియతోనే ముందుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకోవడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ నెలకొంది. నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమాల్లో తమ నియోజకవ ర్గంలో ఏమండలం తమకు ఉంటుందో, ఏ మండలం చేజారుతుందో అన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. తమకు పట్టున్న మండలాలను తమ నియోజకవర్గంలో పడితే బాగుంటుందని సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆశించే అవకాశం ఉందని నియోజక వర్గాల ప్రక్రియలో భాగంగా తమకు బలం ఉన్న మండలాలను తమ నియోజకవర్గంలోకి వేసుకునేందుకు కూటమి ఎమ్మెల్యేలు ప్రయత్నించే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో అలాంటి అవకాశాలు ఎమ్మెల్యేలకు ఉండదని కూడా వాదించే వారు ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమంలో భాగంగా రాజకీయ సమీకరణలు తదితరాలు భారీగా మారనున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ సభ స్థానాలు ఇప్పటి వరకు ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 21 అసెంబ్లీ, 3 లోక్ సభ స్థానాలు ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 175 అసెంబ్లీ స్థానాలు ఉంటే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ద్వారా 263 అసెంబ్లీ స్థానాలు కానున్నాయి. అంటే కొత్తగా 88 అసెంబ్లీ స్థానాలు చేరనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో 12 లోక్ సభ స్థానాలు కొత్తవి రానున్నాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా 6 అసెంబ్లీ స్థానాలు, ఒక లోక్ సభ స్థానం పెరగనుంది. ఇప్పటి వరకు రెండు అసెంబ్లీ స్థానాలు మాత్రమే ఎస్సీలకు కేటాయించారు. నియోజకవర్గాల

మిగతా 3 లో...

గ్రామీణ ఉపాధి హామీ పథకంపై అనంతలో సిపిఐ పాదయాత్ర

- ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో పాదయాత్రకు సన్నాహాలు - సిపిఐ జిల్లా నాయకులతో కే. రామకృష్ణ సమాలోచనలు

అనంతపురం, మార్చి 25, (ప్రభాత వార్త బ్యూరో)

కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మార్పులు చేసి కూలీలకు ఉపాధి దూరం చేసే చర్యలు చేపట్టిందని నిరసిస్తూ సిపిఐ పాదయాత్రకు సన్నాహాలు చేస్తోంది. ఏప్రిల్ 10, 11 ,12 తేదీల్లో మూడు రోజులు పాటు పాదయాత్ర నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ భావిస్తోంది. సిపిఐ జాతీయ కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ స్వయంగా ఇక్కడికి వచ్చి అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలోని సిపిఐ నాయకులు , క్రియాశీలక కార్యకర్తలతో పాదయాత్ర విజయవంతం గురించి

అనంతపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ

మంగళవారం చర్చించారు. పాదయాత్ర ను అనంతపురం శివారు లోని సమతా గ్రామం నుంచి బత్తలపల్లి మీదుగా నార్పల మండలం బండ్లపల్లి వరకు పాదయాత్రను చేపట్టాలని , రెండు జిల్లాలను భాగస్వాములు చేయాలని సిపిఐ నేతలు నిర్ణయానికి వచ్చారు. పాదయాత్ర ప్రారంభానికి, ముగింపుకు సిపిఐ అగ్ర నేతలను ఆహ్వానించాలని జిల్లా నేతల ఉన్నారు. అందులో భాగంగా ముగింపు రోజు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా తదితరులను ఆహ్వానించనున్నారు. పాదయాత్ర విజయవంతం గురించి

మిగతా 4 లో...

నారా లోకేష్ కృషి ఫలితమే ఆర్డిటి FCRA లైసెన్స్ రెన్యువల్ సమస్యకు పరిష్కారం

- ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఆధ్వర్యంలో సంబరాలు

అనంతపురం, మార్చి 25 ప్రభాతవార్త బ్యూరో

యువగళం పాదయాత్రలో ఆర్డిటి సంస్థకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ చేసి చూపించారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అధ్యర్యంలో పార్టీ శ్రేణులంతా కలిసి కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. జోహార్ ఫాదర్ ఫెర్రర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు గారు మాట్లాడుతూ..మంత్రి నారా లోకేష్ చొరవతోనే ఇవాళ ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ సాధించామని స్పష్టం చేశారు.

సంబరాలు చేసుకుంటున్న టిడిపి నేతలు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ దశాబ్దాలుగా ఎనలేని సేవలు అందిస్తోందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్డిటి లైసెన్స్ రెన్యువల్ కోసం అనేక ఆటంకాలు ఏర్పడ్డాయని, వారు ఏనాడు రెన్యువల్ కోసం కనీసం కృషి చేయలేదన్నారు. కానీ ఇప్పుడు కొంతమంది వైకాపా నాయకులు తామేదో చేసామంటూ విడ్డూరంగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు వైసీపీకి కొత్తేమి కాదన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. ఖచ్చితంగా ఎఫ్‌సిఆర్ఏ సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు పూల నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, మాజీ మేయర్ స్వరూప, మాజీ గాండ్ల ఫెడరేషన్ చైర్మన్ విశాలాక్షి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, టిడిపి జిల్లా కమిటీ నాయకులు దబ్బర కుమారస్వామి నాయుడు, కంఠాదేవి, భూ లక్ష్మి, టిడిపి రాష్ట్ర నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మినరసింహులు, చల్లా లక్ష్మీప్రసాద్, కడియాల కొండన్న, పరమేశ్వర్, కొంకరి కమలమ్మ, క్లస్టర్ ఇంచార్జ్‌లు సాకే లక్ష్మినరసింహ, దలవాయి వెంకటనారాయణ, గోపాల్ గౌడ్, వన్నురప్ప, టిడిపి నాయకులు జాఫర్, ముస్వర్, గోపాల్, ఇమ్రాన్, రఫీ, సత్తి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు చంద్రబాబు

- నియోజవర్గం లో 193 చెరువులకు హంద్రీ నీవా నీరు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు పంపిణీ

బుక్కపట్నం, మార్చి 25, ప్రభాతవార్త

రైతుబాంధవుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో ఎడారి ప్రాంతాల్లో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు పారుతున్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాల్లో హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి చెరువులను నింపిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదన్నారు.పుట్టపర్తి నియోజవ ర్గంలోనిబుక్కపట్నంమండలం మారాల, సీకాయ కుంటపల్లి ,కృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటా పర్యటించి కూటం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేశారు. కృష్ణా జలాలు పారడంతో బీడు భూముల్లోసైతం బంగారువంటలుసాగై ఆ పొలా లన్నీ పచ్చగా కళకళలాడుతున్నాయని తెలిపారు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలు రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లుతెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ఒక కుటుంబానికి లక్ష



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నుంచి 1,50,000 వరకు సంక్షేమ లబ్ధి చేకూర్చినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో పేదలకు సేవ చేస్తున్న ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్సిఆర్ఏ మంజూరయ్యేలా ప్రత్యేక కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుకు, మంత్రి నారా లోకేష్ లకు, కేంద్ర ప్రభుత్వ పెద్దలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మారాలలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆస్తి ప్రజల హక్కు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కృష్ణాపురం గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రగలిగిన పట్టాదారుకు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే, ఆర్డివో సువర్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మన ఆస్తిపై మనకే హక్కు ఉంటుందని ఇతరులకు ఎలాంటి హక్కులు ఉండవన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుని,ఆస్తి మన హక్కు అని అన్ని హక్కులు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జీవితాంతం మనం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి, సహకార అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు, గంగాధర్ ,అంజనప్ప ,రామానాయు డు ,హరి,కిష్టప్ప, దుర్గమప్ప, సూరి, తిప్పన్న ,నారాయణస్వామి, రవీంద్ర, సాయి వ్యవసాయా ధికారి నటరాజ్ ,సచివాలయ సిబ్బంది కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరుగన్న నియోజకవర్గాలు.. నేతల్లో ఆందోళనలు

పునర్విభజనతో ఇప్పటి వరకు నిర్మించుకున్న పునాది ఇతరుల వసం కానున్నదా..
ప్రస్తుత నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు పట్టు కోల్పోయినట్టేనా..

రొళ్ల మార్చి25(ప్రభాతవార్త):

చట్ట సభల్లో ప్రవేశానికి ఎదురు చూస్తున్న అధికార ప్రతిపక్ష పార్టీ నేతల్లో ఆందోళనలు కొత్త నేతల్లో ఆశలు చిగురిస్తున్నాయి.వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి అసెంబ్లీ,పార్లమెంట్ స్థానాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేయడంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆసక్తికర చర్చలు మొదలయ్యాయి.2029 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల పునర్విభజన దాదాపు ఖాయం అనే ఊహాగానాలు అందరిలోనూ బలంగా వినిపి స్తున్నాయి.అందుకు తగ్గట్టే మూడు రోజులు క్రితం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కూటమి పార్టీల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ ఇందుకు సంబంధించిన స్పష్టత ఇచ్చినట్టు, అటు కాంగ్రెస్ పార్టీతో కూడా దీనికి సంబంధించి ఓ సమావేశ నిర్వహించేందుకు సన్నద్ధమైనట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మన రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 175 అసెంబ్లీ స్థానాలు 262 నుంచి 263వరకు పెరిగే అవకాశం ఉంటుందని కూడా విశ్లేషణలు



వెలువడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 50శాతం సీట్లు పెరగవచ్చు అంటూనే 263సీట్లకు మించకపోవచ్చనే ఊహాగానాలు వ్యక్తమోతున్న నేపథ్యంలో మన జిల్లాలో కూడా సీట్ల సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాలో రెండు ఎంపీ స్థానాలు,14 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ సంఖ్య 2001 జనాభా లెక్కల ఆధారంగా ఏర్పడింది. ప్రస్తుతం 2011 జనాభాల లెక్కలు ఆధారంగా పునర్విభజన జరగనున్నట్లు తెలుస్తోంది.నియోజకవర్గాల డీలిమిటేషన్ ఉంటుందన్న కేంద్ర ప్రకటనతో రాజకీయ పార్టీల నాయకుల్లో ఒకింత ఆందోళన నెలకుంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే అవకాశాలు పెరుగుతాయని ప్రధాన పార్టీల అధినేతలు పార్టీ నాయకులు చెప్పున్నా ఇప్పుడు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలకు మాత్రం ఒక రకమైన ఆందోళన వెంటాడుతున్నట్టు తెలుస్తోంది. తమకు బాగా పట్టున్న మండలాలు వేరే నియోజకవర్గాల్లో కలిసిపోతే తమ పరిస్థితి ఏమిటన్నది లెక్కలు వేసుకుంటున్నారు. జిల్లాలో ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్యమైన నేతలు 2029 ఎన్నికల్లోనూ అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తమ సామాజిక తరగతి, అభివృద్ధి పరంగా కేంద్రీకరించిన మండలాలు వేరే నియోజకవర్గంలో చేరితే తాము ఇప్పటివరకు నిర్మించుకున్న పునాది ఇతరుల పరం కానుందా అనే అంచనాలు వేసుకుంటున్నారు. కొత్తగా ఎన్ని నియోజకవర్గాలు ఏర్పాటవుతాయి? ఏయే మండలాలు ఏ అసెంబ్లీ సెగ్మెంట్ చేరనున్నాయో తెలియాలంటే మరో రెండేళ్లు పాటు నిరీక్షించాల్సి ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

రైల్వే జి ఆర్ పి సీఐ భార్య ఆత్మహత్య...!..

- భార్యాభర్తల వాగ్వాదం.. క్షణికావేశంలో తనువు చాలించిన చాముండేశ్వరి దేవి - మృతురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సిఐపై కేసు నమోదు..



ఆత్మహత్య చేసుకున్న చాముండేశ్వరి దేవి

ధర్మవరం రూరల్ మార్చి 25 ప్రభాతవార్త

నిండు నూరేళ్లు జీవితాన్ని గడపాల్సి న భార్య భర్తలు మధ్య రగిలిన గొడవ వల్ల క్షణికావేశంలో భార్య బలన్మరణం చేసుకొని తనువు చాలించినది. దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. ధర్మవరం పట్టణం రైల్వే జి ఆర్ పి సీఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ భార్య చాముండేశ్వరి దేవి బుధవారం ఆత్మహత్య చేసుకుంది. టూ టౌన్ సీఐ రెడ్డప్ప వెల్లడించిన వివరాలు మేరకు... రైల్వే జి ఆర్ పి సీఐగా విధులు నిర్వహిస్తున్న అశోక్ కుమార్ శివరాం నగర్‌లో నివాసముంటున్నా రన్నారు. ఈ క్రమంలో భాగంగా విధులు ముగించుకుని ఇంటికెళ్లిన అనంతరం భార్య భర్తల మధ్య వాగ్వివాదం చోటు చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వాగ్వివాదం చేసుకున్న అనంతరం సీఐ భార్య చాముండేశ్వరి దేవి, రైల్వే జి ఆర్ పి సీఐ వేర్వేరు గదుల్లో ఉన్నట్లు తెలుస్తుంది. ఆమె మనస్థాపానికి గురై క్షణికావేశంలో బెడ్ రూమ్ లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. భర్త ఉదయం లేవగానే బెడ్ రూమ్ లోకి వెళ్లి చూడగానే భార్య ఆత్మహత్య చేసుకున్నట్లు సంఘటనను చూసిన జి ఆర్ పి సిఐ అశోక్ కుమార్ భార్య సమీప బంధువులకు సమాచారాన్ని తెలియజేశారు. వీరికి ఇరువురు సంతనం కాగా కుమార్తె వర్షిత అనంతపురంలోని సాయిబాబా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేస్తుంది. అదేవిధంగా కుమారుడు పునీత్ రామ్ పుట్టపర్తిలోనే సత్యసాయి కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్నారు. మృతురాలను ధర్మవరం వైద్యశాలకు పోస్టుమాస్టర్ కు తరలించారు. అనంతరం మృతురాలు అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సిఐ రెడ్డప్ప వెల్లడించారు.

ఎంపీడీవో కార్యాలయానికి గ్రహణం నిలిచిన బిల్లులు

అధికారులకు ప్రజాప్రతినిధులకు మండల అభివృద్ధి పట్టదా..?

బ్రహ్మసముద్రం మార్చి 25 ప్రభాతవార్త

ఎంపీడీవో కార్యాలయ దృశ్యం

మండల అభివృద్ధికి ప్రధాన కీలకమైన అధికారి మండల ప్రజా పరిషత్ అధికారి లేకపోవడంతో మండల అభివృద్ధి నత్త నడకన సాగుతుందని ప్రజలు వాపోతున్నారు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఉమాదేవి 16వ తేదీ 12వ నెల నుండి సెలవు పై వెళ్లడంతో మండల అభివృద్ధి నత్తనడకన సాగుతుందని ప్రజలు వాపోతున్నారు ఎంపీడీవో ఉమాదేవి సెలవు పై వెళ్లడంతో కళ్యాణదుర్గం ఈఓపిఆర్డి రంగనాయకులకు అదనపు బాధ్యతలు అప్పగించిన ఆయన కూడా నాలుగవ తేదీ మూడవ నెల సెలవు పై వెళ్లారు 17 తేదీతో రంగనాయకులు సెలవు ముగిసిన బాధ్యతలు చేపట్టకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి మండల అభివృద్ధి అధికారిపై రాజకీయ ఒత్తిళ్లు పెరగడం వల్లే ఎంపీడీవో కార్యాలయానికి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టడానికి అధికారులు వెనకడుగు వేస్తున్నారు అన్న విమర్శలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి మండల అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి మండల అభివృద్ధికి సహకరిస్తారా వేచి చూడాలి.

మున్సిపల్ మార్కెట్ వేలం పాట ..

దినసరి సుంకం వసూలు రు 31.70 లక్షలు

వారపు సంత వేలం పాటు రు 11.40 లక్షలు

ఈ ఏడాది పెరిగిన మున్సిపల్ ఆదాయం

వేలంపాటను దక్కించుకున్న మల్లికార్జున

రాయదుర్గం మార్చి 25 ప్రభాతవార్త

రాయదుర్గం మున్సిపా లిటీ మార్కెట్ లో దినసరి, వారాంతపు సుంకం వసూ లు వేలంపాటలో పట్టణాని కి చెందిన మల్లికార్జున దక్కించుకున్నారు దినసరి వేలంపాటను రు 31,70,000 వారపు సంత సుంకం వసూలు ను 11 లక్షల 40 వేలు వేలంపాటలో సొంతం చేసుకున్నాడు గత ఏడాది కన్నా ఈఏడాది మున్సిపల్ ఆదాయంపెరిగినట్లు కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

మండల వ్యవసాయ అధికారి వాసుకిరాణి

శెట్టూరు, మార్చి 25 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయ అధికారి వాసుకి రాణి

సరైన సమయం లో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించి మంచి పంటలను దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి వాసుకీ రాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న స్థానిక వ్యవసాయ గోడౌన్‌లో బుధవారం రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మట్టి పరీక్షలు లోతు దుక్కులు మేలైన రకాల వర్షాధార పంటలు ప్రకృతి వ్యవసాయం పెట్టుబడి సాయం ఏపీ ఎఫ్ పి ఎస్ పథకం గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. అంతేకాకుండా గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం వ్యవసాయ అధికారి గోపాల్ ఏఈఓ ఆంజనేయులు ఎస్పీఎం సిబ్బంది రాజశేఖర్ జయలక్ష్మి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

కందుల అమ్మిన డబ్బుల కోసం రైతుల ఎదురుచూపులు..!

-నెలరోజులు గడిచిపోతున్నా ఎవరూ పట్టించుకోలేదంటున్న రైతులు

-మార్క్‌ఫెడ్ అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

కందులు అమ్మిన డబ్బుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. విడవనకల్లులో మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటైన కందుల కొనగోలు కేంద్రంలో గత నెల 27వ తేదీన కందులను అమ్మిన రైతులకు నెలరోజులు కావస్తున్నా వారి ఖాతాల్లోకి డబ్బులు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతుల నుండి కందులు కొనగోలు చేసిన వారం పది రోజుల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తామని చెబుతోందని అయితే ఇప్పటివరకు తమ ఖాతాల్లోకి డబ్బులు జమ కాలేదని రైతులు వాపోతున్నారు. ఇదేమని కొనగోలు కేంద్రంలో అడిగితే స్పష్టమైన సమాధానం లేదని తాము డబ్బుల కోసం ఇంకెంత కాలం ఎదురు చూడాలని వారు ప్రశ్నిస్తున్నారు. దాదాపు 50 మంది రైతులకు మార్క్‌ఫెడ్ ద్వారా కోటి వరకు డబ్బులు రావాల్సి ఉందని తెలుస్తోంది. ఈ విషయమై ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి తమ ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మార్క్‌ఫెడ్ డీఎం వివరణ : ఈ విషయమై మార్క్‌ఫెడ్ డీఎం పెన్నేశ్వరిను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ వారం రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. మావద్ద ఎలాంటి పెండింగ్ లేదని కొన్ని అనివార్య కారణాలవల్ల ఇబ్బందులు తలెత్తిన మాట వాస్తవమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

వినాయక బాలాజీ గ్యాస్ గోడౌన్‌ను తనిఖీ చేసిన ఆర్డిఓ వసంతబాబు

బెలుగుప్ప, మార్చి 25 ప్రభాతవార్త

బెలుగుప్ప మండలకేంద్రంలో బుధవారం కళ్యాణదుర్గం ఆర్డిఓ వసంతబాబు ఆకస్మికంగా వినాయక బాలాజీ గ్యాస్ గోడౌన్‌ను తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏజెన్సీ శ్రీధర్‌తో మాట్లాడుతూ.. గ్యాస్ వినియోగ దారునికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్‌ను పంపిణీ చేయాలని ఆర్డిఓ వసంతబాబు తెలిపారు. మండలంలో 11,368 వినియోగదారులు, 1400 మందికి డబుల్ గ్యాస్ వినియోగదారులు, కమర్షియల్ ఏవీ లేవన్నారు. తహశీల్దారు కార్యాలయంలో మండలానికి చెందిన ప్రజా సమస్యల వేదిక రీ ఓపెన్ ల్యాండ్‌కు సంబంధించిన అర్జీలను పరిశీలించి త్వరలో మీకు ఆన్‌లైన్ చేస్తామని వచ్చిన రైతులకు ఆర్డిఓ వసంతబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే తహశీల్దారు గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, వీఆర్ఓలు, గ్యాస్ ఏజెన్సీ శ్రీధర్‌బాబు తెలిపారు.

హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువకు బందోబస్తు

పరిగి మార్చి 25(ప్రభాత వార్త):

పరిగి మండలంలోని మోద రెవెన్యూ గ్రామంలోని కోనాపురం నుండి గోరవనహళ్లి మరియు కొడిగెనహళ్లి చెరువులకు హంద్రీనీవా సుజల ప్రవంతి కాలువ ద్వారా నీటిని తరలిస్తున్నారు కాగా రాత్రి వేళలో గుర్తు తెలియని వ్యక్తులు కాలువకు గండ్లు కొడుతూ నీటి వృథాకు పాల్పడుతున్నారు ఇది గమనించిన నీటి వినియోగదారుల సంఘం డైరెక్టర్లు మరియు అధ్యక్షులు అర్జీ రూపంలో వినతి పత్రం ఇవ్వగా తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యపై ఆ కాలువకు బందోబస్తు గా రెవిన్యూ సహాయకులను రాత్రిపూట బందోబస్తుఏర్పాటు చేయడం జరిగింది.

విద్యుదాఘాతంతో మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగి మృతి

ఎమ్మెల్యే 5 లక్షలు పరిహారం

అన్ని విధాల ఆదుకుంటామన్న కమిషనర్

హిందూపురం మార్చి 25 ప్రభాతవార్త

మృతి చెందిన రమేష్

స్థానిక పురపాలక సంఘంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న రమేష్(48) బుధవారం మోత్కుపల్లి వద్ద పైప్ లైన్ లీకేజీ సంబంధిత పనిచేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై దుర్మరణం చెందాడు. ఆ సమయంలో మున్సిపాలిటీ నందు మార్కెట్ వేలం పాటలను నిర్వహిస్తున్న కమిషనర్ మల్లికార్జున కు సమాచారం రాగా హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. మృతదేహాన్ని సందర్శించి సంఘటన పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

దృష్టికి తీసుకుపోగా సొంతంగా ఐదు లక్షల రూపాయలు పరిహారం ఇస్తున్నట్లు వెల్లడించారు. తక్షణ సాయం కింద మున్సిపాలిటీ తరఫున కమిషనర్ 50 వేల రూపాయలు, ఎమ్మెల్యే ద్వారా పి ఏ బాలాజీ 50 వేల రూపాయలను మృతుని భార్యకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, మున్సిపల్ వర్కర్ల ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి సరైన ఆర్థిక పరిహారం ఇవ్వడంతో సహా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ తరఫున 5 లక్షలు, ఎమ్మెల్యే బాలయ్య 5 లక్షలు, అంత్యక్రియలకు 15,000, యాక్సిస్ బ్యాంక్ ద్వారా ప్రమాద బీమా 20 లక్షలు, మృతుని పిల్లల విద్యాభ్యాసం కోసం 4 లక్షల నుంచి 8 లక్షల వరకు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా ఈపీఎఫ్, ఈఎస్ఐ నందు మృతుడి పొదుపు సొమ్ము పై మూడు రెట్లు అధికంగా వస్తుందని చెప్పారు. కుటుంబంలో అర్హత ఆధారంగా ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా సహ ఉద్యోగి మృతి చెందిన సమాచారం తెలుసుకొని మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చి మృతదేహాన్ని సందర్శించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. టిడిపి నాయకులు యుగంధర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో వడదెబ్బపై అప్రమత్తం ఉండాలి - డాక్టర్ షరీఫ్

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ షరీఫ్

కణేకల్, మార్చి 25 ప్రభాతవార్త :

వేసవికాలంలో పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని కణేకల్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ షరీఫ్ సూచించారు. బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయట ఎక్కువసేపు గడపడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చని హెచ్చరించారు. వడదెబ్బ లక్షణాలు తలనొప్పి, తల తిరగడం, అధిక దాహం, వాంతులు, అలసట, బలహీనత, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూ రోజంతా తగినంత నీరు తాగాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వినియోగించాలని, తేలికపాటి కాటన్ దుస్తులు ధరించాలని చెప్పారు. మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి, చల్లని నీరు లేదా ఓఆర్ఎస్ ఇవ్వాలని, శరీరాన్ని తడి గుడ్డతో చల్లబరచాలని సూచించారు. పరిస్థితి తీవ్రమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ఏరియా ఆసుపత్రికి తరలించాలని అన్నారు. అదేవిధంగా, వేసవికాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ మేరకు వైద్య సిబ్బందికి ఇప్పటికే తగిన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భారతి, అబ్దుల్ సలాం, నిరీష, జయశ్రీ, హనీఫ్, హెడ్ నర్స్ పద్మావతి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సుంకం వసూళ్ల టెండర్లలో పంచాయతీకు స్వల్పంగా పెరిగిన ఆదాయం..!

-అప్‌సెట్ ప్రైజ్ కంటే కేవలం రూ.5,356 ఆదాయం మాత్రమే

పెరుగుదల -ఎంఆర్ ఫీజు రూ.100 నుండి రూ.1,000

పెంచడంపై టెండర్‌దారుల ఆందోళన

ఉరవకొండ, మార్చి 25 ప్రభాతవార్త

టెండరు బాక్సులను తెరుస్తున్న దృశ్యం

సుంకం వసూళ్ల టెండర్లలో ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు నామమాత్రంగా ఆదాయం పెరిగింది. టెండరుదారుల సిండికేట్ కారణంగా ఈ పరిస్థితి నెలకొంది.

టెండర్ ఫీజు పెంపుపై పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీను ప్రశ్నిస్తున్న టెండరుదారులు

డీఎల్‌పీవో ప్రధానమైన ఐదు సుంకం వసూళ్ల టెండర్లకు సంబంధించి 45,32,330 రూపాయలు అప్‌సెట్ ప్రైజ్ నిర్ణయించగా హెచ్చు టెండర్లు 45,37,686 రూపాయలకు ఖరారుకాగా పంచాయతీకు కేవలం 5,356 రూపాయలు మాత్రమే ఆదాయం పెరిగింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 4,17,386 రూపాయలు ఆదాయం పెరగడం విశేషం. వివరాల్లోకి వెళితే...పంచాయతీకు ఆదాయాన్నిచ్చే వ్యాపారుల నుండి 2026-27 సంవత్సరానికిగాను సుంకం వసూళ్లకు సంబంధించిన సీల్డ్ టెండర్లు బుధవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్‌డీ సతీష్‌బాబు పర్యవేక్షణలో పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగాయి. మధ్యాహ్నం టెండరు బాక్సులను తెరిచి టెండర్లను ఖరారు చేశారు. దినసరి మార్కెట్ నుండి సుంకం వసూళ్ల టెండర్‌కు డీఎల్‌పీవో అప్‌సెట్ ప్రైజ్ 16,15,900 రూపాయలుగా నిర్ణయించగా సి.సుధాకర్ 16,17,786 రూపాయలకు దక్కించుకున్నారు. బస్టాండ్ నుండి సుంకం వసూళ్ల టెండర్‌కు అప్‌సెట్ ప్రైజ్ 8,09,600 రూపాయలుగా నిర్ణయించగా ఎం.గోవిందు 8,10,000 రూపాయలకు దక్కించుకున్నారు. కసాయి అంగళ్ల నుండి సుంకం వసూళ్ల టెండర్‌కు అప్‌సెట్ ప్రైజ్ 8,54,480 రూపాయలుగా నిర్ణయించగా హెచ్.బసవరాజు 8,55,000 రూపాయలకు దక్కించుకు న్నారు. మేకలు గొర్రెల మార్కెట్ నుండి సుంకం వసూళ్ల టెండర్‌కు అప్‌సెట్ ప్రైజ్ 8,83,850 రూపాయలుగా నిర్ణయించగా బండారు ఈశ్వరయ్య 8,84,900 రూపాయలకు దక్కించుకున్నారు. పాయిఖానా నుండి సుంకం వసూళ్ల టెండర్‌కు అప్‌సెట్ ప్రైజ్ 3,68,500 రూపాయలకు నిర్ణయించగా ఎం.పెన్నయ్య 3,70,000 రూపాయలకు దక్కించుకున్నారు. టెండర్ దక్కించుకున్న వారు ఏప్రిల్ 1వ తేదీ నుండి 2027 మార్చి 31 వరకు సుంకం వసూళు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. కాగా గ్రామ పంచాయతీవారు టెండరు దరఖాస్తు ఫీజును 100 రూపాయల నుండి 1,000 రూపాయల వరకు పెంచడంపై పలువురు టెండరుదారులు ఆందోళనకు దిగారు. ఉన్నఫలంగా ఇలా ఎలా పెంచుతారని పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీతో వాగ్వాదానికి దిగడం విశేషం.

వైసీపీ నాయకునికి నివాళి

హిందూపురం టౌన్ మార్చి 25 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న వేణు రెడ్డి

పట్టణం లోని వై ఎ స్ ఆ ర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నింకంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ భర్త రియాజ్ అస్వస్థతో మృతి చెందారు. విషయం

మృతదేహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

తెలుసుకున్న వైసీపీ నియోజక వర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి బుధవారం వారి నివాసానికి వెళ్లి మృతదేహా న్ని సందర్శించి నివాళులర్పించా రు. తదుపరి విద్యుత్ షాక్ తో చనిపోయిన మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుడు రమేష్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. వైసీపీ నాయకులు శివకుమార్, ఆసిఫ్, డాక్టర్ బాషా, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మకపు ప్రకటన సహిత ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థికసేవల శాఖ.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్.

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్:040-24756467

ఆర్.పి.నెం.10 ఆఫ్ 2024 తేది:16.03.2026

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల బకాయిల వసూళ్ళ చట్టం, 1993తో చదవబడుతూ ఆదాయపుపన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్స్ 38,52(2) క్రింద అమ్మకపు ప్రకటన.

(సిహెచ్ 1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (ఇంతకు పూర్వము కార్పొరేషన్ బ్యాంక్), బ్రాంచి కార్యాలయము: 4/659, చింతల రాయునిగుడి వీధి, తాడిపత్రి, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515411. ప్రాతినిధ్యము వహిస్తున్నది అధీకృత అధికారి-0

సర్టిఫికెట్ హోల్డర్.

(సిడి 1) నూతనపాటి దీప, భర్త: ఎన్. చితంబర్, డోర్.నెం.11-512, అరవిందనగర్, నార్పల గ్రామము, షెప్పర్డ్ స్కూల్ దగ్గర, అనంతపురము, ఆంధ్ర ప్రదేశ్-515001 మరియు డోర్.నెం.6-5-486, శ్రీ నిలయము, జస్టిస్ ఎమ్. రంగారెడ్డి ఇల్లు, 1వ ఫ్లోరు, రామ్‌నగర్ బ్రిడ్జి దగ్గర, అనంతపురము-515004.

(సిడి 2) మాలపాటి హైమావతి, భర్త:ఎమ్.భాస్కర్ నాయుడు, డోర్.నెం.15/229, కమలా నగర్, అనంతపురము-515001.

(సిడి 3) గోనుగుంట్ల కులశేఖర్ నాయుడు, తండ్రి: జి. వెంకట నాయుడు, డోర్.నెం. 2-1, మెయిన్ రోడ్డు, మాల్యవంతము, బత్తలపల్లి మండలము, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515661.

(సిడి 4) ఎస్. పుష్పలత, భర్త: పి. దామోదర ప్రసాద్, డోర్.నెం.3-6-497, ఫ్లాట్ నెం.304, సాయికృప అపార్ట్మెంట్స్, హిమాయత్ నగర్, హైదరాబాద్-500029.

(సిడి 5) పి. సుజాత, భర్త: పి. నాగరాజు, డోర్.నెం.11-512, అరవిందనగర్, నార్పల గ్రామము, షెప్పర్డ్ స్కూల్ దగ్గర, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515001.

(సిడి 6) నూతనపాటి చితంబర్, తండ్రి: ఎన్. వెంకటనాయుడు, డోర్.నెం.11-512, అరవిందనగర్, నార్పల గ్రామము, షెప్పర్డ్ స్కూల్ దగ్గర, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515001 మరియు డోర్.నెం. 6-5-486, శ్రీ నిలయము, జస్టిస్ ఎమ్. రంగారెడ్డి ఇల్లు, 1వ ఫ్లోరు, రామ్‌నగర్ బ్రిడ్జి దగ్గర, అనంతపురము-515004.

(సిడి 7) పులేటిపల్లి నిజాం, తండ్రి: పులేటిపల్లి ఎర్రిస్వామి, డోర్.నెం.28-3-191, తారకనాథ్ కాలని, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515001

సర్టిఫికెట్ డెటార్స్.

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 ప్రకారము రుణ బకాయిల వసూలు యొక్క సెక్షన్ 19(22) క్రింద గౌ॥ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ ద్వారా ఆర్.పి.నెం.10/2024, తేది:10.01.2024తో జారీ చేసిన రికవరి సర్టిఫికెట్.

ఆదాయపు పన్ను చట్టం, 1961లోని 2వ మరియు 3వ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్ నందు వడ్డీ, వ్యయాలు వగైరాలతో **రూ॥5,78,60,459.43 (అక్షరాల ఐదు కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల అరవై వేల నాలుగు వందల యాభై తొమ్మిది మరియు నలభై మూడు పైసలు మాత్రమే)** యొక్క **ఆర్.పి నెం.10/2024** నందు రికవరి ప్రొసీడింగ్స్ ను దిగువ సంతకందారు చేపట్టడం జరిగింది. రికవరి సర్టిఫికెట్ యొక్క సంతృప్తి మేరకు జోడించబడిన షెడ్యూలునందు వివరించిన తనఖా పెట్టిన/జతపరచిన ఆస్తి యొక్క విక్రయం కొరకు ఆదేశించడం జరిగింది. **గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డి.ఆర్.టి** వారి ద్వారా జారీ చెయ్యబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం (ఇదివరకే వసూలు చెయ్యబడిన ఏదేని మొత్తం మినహాయించి) **తేది.30.04.2026నాటికి (విక్రయం కొరకు నిర్ణయించిన తేది) నూతనపాటి దీవ మరియు ఇతరుల నుండి రూ॥5,78,60,459.43 (అక్షరాల ఐదు కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల అరవై వేల నాలుగు వందల యాభై తొమ్మిది మరియు నలభై మూడు పైసలు మాత్రమే)(డిక్రీ మొత్తము)** మరియు వడ్డీ, వ్యయం బకాయి కలదు. వ్యయాలు చెయ్యబడిన ఏదేని ఆదేశం యొక్క గిర్వాజరు నందు సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది. కావున సదరు ఆస్తులను వాయిదా కొరకు తదుపరి ఎటువంటి ఉత్తర్వు జారీ చేయని పక్షములో ఇ-వేలం ద్వారా **తేది.30.04.2026న సదరు ఆస్తి అమ్మబడును** మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ద్వారా వెబ్‌సైట్ **www.baanknet.com** ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. సంప్రదించవలసిన నెంబర్:8291220220, మెయిల్ ఐడి:**support.baanknet@psballiance.com**. మరిన్ని వివరముల కొరకు సంప్రదించండి:పి. నాగ **శివ కుమార్, చీఫ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిపత్రి బ్రాంచి, మొబైల్ నెం.9502184699,** మెయిల్ ఐడి:ubin0805521@unionbankofindia.bank వేలం అమ్మకమునకు సంబంధించిన ఆస్తుల యొక్క టైటిల్ గురించి, ఇదివరలో రుణముల సర్టిఫికెట్ మరియు టైటిల్ డీడ్స్ యొక్క కాపీల కొరకు షెడ్యూల్ ఆస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంతట వారే తనిఖీ చేసుకొనవలెను.

నియమ నిబంధనలు

1. సదరు స్థిరాస్తిని షెడ్యూల్‌లో తెలిపిన విధంగా అమ్మబడును.
2. సదరు ఆస్తులను రిజర్వు ధరలు **Lot No.1. Rs.2,90,00,000/-, Lot No.2 .Rs.1,17,00,000/-, Lot No.3. Rs.89,00,000/-, Lot No.4. Rs.87,00,000/-, Lot No.5. Rs.74,00,000/-, Lot No.6. Rs.78,00,000/-** తగ్గకుండా అమ్మబడును.
3. **సదరు ఆస్తులను తేది.30.04.2026న వేలం వేయబడును.**
4. అమ్మకము గురించి ఏ అధికారి లేదా ఇతర వ్యక్తులకు నిర్వహించుటకు ఎటువంటి అధికారము లేదు. అయినప్పటికి ప్రత్యక్షముగా గాని లేదా పరోక్షముగా గాని ఆస్తిపై వారి ఆసక్తి సేకరణలు కొరకు బిడ్డు దాఖలు చేయవచ్చును మరియు ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్, 1962 లో పొందుపరచిన రూల్స్ ప్రకారము మరియు ఆదాయపన్ను చట్టం 1961లోని 2వ షెడ్యూల్లో పొందుపరచిన నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడును.
5. ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగంగా బిడ్డు దాఖలు చేయుటకు ముందుగానే ధరఖాస్తు ఫారము మరియు ప్రొసీడర్, వేలం అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **www.baanknet.com** ను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.
6. ఈ క్రింది సంతకముదారుకు తెలిసిన సమాచారము మేరకు షెడ్యూల్ అనుబంధములోని వివరములను పొందుపరిచినారు. కానీ ఈ ప్రకటనలో ఏవైన తప్పులు లేదా అసంబద్ధత లేదా తీసివేతలు ఉన్నచో క్రింది సంతకముదారు జవాబుదారి కాదు.
7. రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు మొత్తమును దాఖలు చేసిన అతనినే బిడ్డు దాఖలు చేయుటకు చట్టబద్ధ అర్హత కలిగినట్లుగా సూచించి ఆస్తి అత్యధిక బిడ్డరునే ఆస్తి యొక్క కొనుగోలుదారుగా ప్రకటించబడును. అత్యధిక బిడ్డు స్వీకరించుటకు ఈ క్రింది సంతకముదారు పూర్తి హక్కులు కలిగియుండురు. అలాగే ఆఫరు చేసిన మొత్తము స్పష్టముగా తగిన మొత్తమునకు సరిపోనిచో తిరస్కరించుటకు కూడా హక్కులు కలవు.
8. రిజర్వు ధరలో **10%** ధరావత్తు సొమ్ముగా **తేది.28.04.2026** కన్నా ముందుగా **RTGS/NEFT/Funds** Transfer ద్వారా ఖాతా నెం.**311221980050000** ఖాతా పేరు:**Inward RTGS Account, IFSC Code:UBIN0931128** కు బిడ్డరు ద్వారా జమచేయవలెను లేదా **రిజిస్ట్రార్, డిఆర్‌టి-2, హైదరాబాద్** వారి పేరును **డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్** ద్వారా కూడా చెల్లించవచ్చును.
9. విజేత బిడ్డరు కొనుగోలు ఖరారైన తురువాత **10%** ధరావత్తును సర్దుబాటు చేసిన తరువాత మరుసటి దినము **మ॥3.00 గం॥లలోగా** పైన తెలిపిన పేరా 8 లోని వివరముల ప్రకారం సదరు ఖాతాకు **25%** వెంటనే చెల్లించవలెను. ఒక వేళ మరుసటి దినము సెలవు దినము లేదా ఆదివారము అయినచో ఆ మరుసటి దినమున చెల్లించవచ్చును. మిగిలిన **75%** మొత్తమును వేలం తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవచ్చును.
10. పైన తెలిపిన వాటికి అదనముగా రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారికి రూ.1000/- వరకు **2%** మరియు రూ॥1000/-ని మించినచో **1%** ను రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి పేరున డిడి ద్వారా పౌండేజ్‌ఫీజుగా చెల్లించవలెను.
11. ఒక వేళ నిర్ణీత సమయములోగా డిపాజిట్ మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అమ్మకము యొక్క ఖర్చులను మినహాయించిన తరువాత ఈ క్రింది సంతకముదారు సరిఅయినదే అని భావించినచో ప్రభుత్వమునకు పూర్తిగా రద్దు చేసి మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తిపై అన్ని హక్కులను రద్దు చేసి లేదా కొంత మొత్తమును రద్దు చేసి తిరిగి అమ్మబడును. అట్టి సమయములో తాజాగా అమ్మకపు నోటీసును జారీ చేసి ఆస్తిని తిరిగి అమ్మబడును.
12. కొనుగోలుదారు ఆస్తి యొక్క బిడ్డింగ్ సమయములో వర్తించు చట్టబద్ధ నిబంధనలను పాటించవలెను. అట్టి ఆస్తిని **ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది** అలానే నిబంధనపై అమ్మబడును. బిడ్డర్లు చట్టబద్ధ బకాయిలు అనగా పన్నులు లేదా చార్జీలు, రుణములు, యాజమాన్యం గురించి వారంతట వారే క్షుణ్ణముగా తనిఖీ చేసుకొనవలెను. బిడ్డు దాఖలుకు పూర్వమే బిడ్డర్లు వారంతటవారే తనిఖీ చేసుకొన్నట్లుగా భావించెదము.
13. **సదరు ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది** అలానే నిబంధనపై అమ్మబడును.
14. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా వేలము వాయిదా వేయుటకు లేదా అసంబద్ధ కారణములు ఉన్నట్లు భావించినచో అన్ని లేదా కొన్ని బిడ్లు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు ఈ క్రింది సంతకందారుకు పూర్తి హక్కులు కలవు.

అమ్మకమునకు ఉంచిన స్థిరాస్తి వివరణ

లాట్ నెం.1 ఆస్తి **(AS per MODT - 8164/2015) (Property belonging to Defendant No.1)**

అనంతపురము ఆర్.డి మరియు శింగనమల ఎస్.ఆర్.డి, చామలూరు గ్రామ పొలములు మరియు పంచాయితీనందలి ఆస్తి.

ఐటమ్ నెం.1: సర్వే నెం.204, మొత్తము విస్తీర్ణము: ఎసి.15.89 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.7.60 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: గంగప్పకు చెందిన భూమి, పడమర: సావిత్రమ్మకు చెందిన భూమి, ఉత్తరము: ఆదినారాయణ మరియు నడిమిదొడ్డి తలారి పెద్దన్నకు చెందిన భూమి. దక్షిణము: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి.

ఐటమ్ నెం.2: సర్వే నెం.202, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.28 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.6.70 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: ఫక్రుద్దీన్‌కు చెందిన భూమి, పడమర:ఎమ్. బలరామయ్య మరియు గంగప్పలకు చెందిన భూమి, ఉత్తరము: ఎమ్. బలరామయ్య కు చెందిన సర్వే నెం.214లో ఎసి.0.04 సెంట్ల విస్తీర్ణముకల భూమి దక్షిణము: ఇదే సర్వే నెంబరుల ఎన్. హైమావతికి చెందిన భూమి.

ఐటమ్ నెం.3: సర్వే నెం.205/2, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.43 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.2.52 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: ఎన్.చితంబర్‌కు చెందిన భూమి, దక్షిణము: రాళ్ళగుట్ట మరియు రాజేంద్రకు చెందిన భూమి. పడమర: సావిత్రమ్మకు చెందిన భూమి, ఉత్తరము: గంగప్పకు చెందిన భూమి.

ఐటమ్ నెం.4: సర్వే నెం.205/2, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.43 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.4.43 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: సర్వే నెం.202నందలి భూమి, దక్షిణము: సర్వే నెం.202నందలి భూమి, పడమర: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి, ఉత్తరము: గంగప్పకు చెందిన భూమి.

ఐటమ్ నెం.5: సర్వే నెం.205/1, మొత్తము విస్తీర్ణము: ఎసి.18.60 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.3.04 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: క్రింద తెలిపిన 6వ ఐటము నందలి ఆస్తి, దక్షిణము:ఎమ్. రాజేంద్రకు చెందిన భూమి, పడమర: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి, ఉత్తరము: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి.

ఐటమ్ నెం.6: సర్వే నెం.205/1, మొత్తము విస్తీర్ణము: ఎసి.18.60 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.1.02 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు:పి. జయరామప్పకు చెందిన భూమి, దక్షిణము: ఎమ్. రాజేంద్రకు చెందిన భూమి, పడమర: పెద్ద గురుమూర్తికి చెందిన భూమి, ఉత్తరము: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి.

ఐటమ్ నెం.7: సర్వే నెం.205/1, మొత్తము విస్తీర్ణము: ఎసి.18.60 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.0.63 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి, దక్షిణము: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి, పడమర: పెద్ద గురుమూర్తికి చెందిన భూమి, ఉత్తరము: ఇదే సర్వే నెంబరులో ఎసి.0.56 సెంట్లవిస్తీర్ణములోని బావి.

ఐటమ్ నెం.8: సర్వే నెం.205/1, మొత్తము విస్తీర్ణము: ఎసి.18.60 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.0.15 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: బావి, దక్షిణము: పెద్ద గురుమూర్తికి చెందిన భూమి, పడమర: ఆదినారాయణకు చెందిన భూమి, ఉత్తరము: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి.

ఐటమ్ నెం.9: సర్వే నెం.205/1, మొత్తము విస్తీర్ణము: ఎసి.18.60 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.0.14 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి, దక్షిణము:చెరిష్ క్రియేటివ్స్, పెద్ద గురుమూర్తికు చెందిన ఐటమ్ నెం. 3నందలి ఆస్తి పడమర: రస్తా, ఉత్తరము: ఎన్.దీపకు చెందిన భూమి.

ఐటమ్ నెం.10: సర్వే నెం.205/2, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.43 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.2.91 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: పెద్దసుబ్బరాయుడుకు చెందిన భూమి, దక్షిణము:ఎమ్. రాజేంద్రకు చెందిన భూమి, పడమర: సర్వే నెంబరు.205/1నందలి భూమి, ఉత్తరము:చెరీష్ క్రియేటివ్స్‌కు చెందిన భూమి.

లాట్ నెం.2 కు చెందిన ఆస్తి.

Description of Lot-2 Property
(As per MODT 8164/2015)
(Property belonging to Defendant No.2)

అనంతపురము ఎస్.ఆర్.ఒ మరియు ఆర్.డి, అనంతపురము కార్పొరేషన్ ఏరియా నందలి నివాస స్థలము, అనంతపురము ఎస్.ఆర్.డి మరియు ఆర్.డి అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, మారుతి నగర్ ఏరియా, వార్డ్ ఓల్డ్-4, న్యూ-4, ప్రస్తుతం-6, టిఎస్ నెంబరు:233/1, విస్తీర్ణం: ఎసి.0.06.88 సెంట్లు లేదా 332.99 చ॥గలు, డోర్ నెం. పాత: లేదు, నూతన:378-బి2, ప్రస్తుతం:604, ప్రస్తుతం:6-3-954, అసెస్‌మెంట్ నెం.ఓల్డ్-లేదు, న్యూ.1458, ప్రస్తుతం:4872, ప్రస్తుతం-1001040818

సరిహద్దులు: తూర్పు: శ్రీ ఎన్.చిదంబర్‌కు చెందిన డోర్ నెం.6-3-953 కలిగిన ఇల్లు, పడమర:సుమంగళమ్మకు చెందిన ఇల్లు, ఉత్తరము: నరసప్పకు చెందిన ఇల్లు, దక్షిణము: రోడ్డు.

కొలతలు: తూర్పు నుండి పడమరకు: 30 అడుగులు లేదా 9.14 మీటర్లు, ఉత్తరము నుండి దక్షిణమునకు: 100 అడుగులు లేదా 30.50 చ.మీటర్లు, మొత్తము విస్తీర్ణము:333.33 చ.గజాలు.

Description of Lot-3 Property
(As per MODT 5006/2016)
(Property belonging to Defendant No.2)

అనంతపురము రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, వార్డు నెం.ప్రెజెంట్-11, పాత టిఎస్.నెం.2679/5, కొత్త టి.ఎస్.నెం.2680/5, పాత ప్లాటు నెం.26, కొత్త ప్లాటు నెం.28, ప్రస్తుతము ఎల్.పి నెం.227/1981, స్థల విస్తీర్ణము:278.30 చ॥గలు. **దీనికి హద్దులు:** తూర్పు: ప్రస్తుతము కొత్త ప్లాటు నెం.21, దక్షిణము: ప్రస్తుతము కొత్త ప్లాటు నెం.29, పడమర: 30 అడుగుల రోడ్డు, ఉత్తరము: ప్రస్తుతము కొత్త ప్లాటు నెం.27, ఈ ఆస్తి డోర్.నెం.11-309కి దగ్గరలో ఉన్నది.

Description of Lot-4 Property
(As per MODT 8163/2015 and Letter of Continuity dated. 24.10.2016)
(Property belonging to Defendant No.2)

అనంతపురము ఆర్.డి మరియు శింగనమల ఎస్.ఆర్.డి, చామలూరు గ్రామ పొలములు మరియు గ్రామ పంచాయితి నందలి ఆస్తి

ఐటమ్ నెం.1: సర్వే నెం.205/1, మొత్తము విస్తీర్ణము: ఎసి.18.60 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.8.32 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు:ఎమ్.హైమావతికి చెందిన భూమి, పడమర: ఎన్.దీపకు చెందిన భూమి, ఉత్తరము: ఎన్.దీపకు చెందిన భూమి, దక్షిణము: ఎన్.దీపకు చెందిన భూమి.

ఐటమ్ నెం.2: సర్వే నెం.196/1ఏ, మొత్తము విస్తీర్ణము: ఎసి.15.23 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.2.65 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: డి. ముత్యాలరెడ్డికి చెందిన భూమి, పడమర: గంగప్పకు చెందిన భూమి, ఉత్తరము: రస్తా మరియు కెనాల్, దక్షిణము: ఎన్.దీప, లక్ష్మీదేవి మరియు ఫక్రుద్దీన్ లకు చెందిన భూమి.

ఐటమ్ నెం.3: సర్వే నెం.205/2, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.43 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.2.52 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: ఎన్.దీపకు చెందిన భూమి, పడమర: చెరిష్ క్రియేషన్స్ మరియు దీపలకు చెందిన భూమి, ఉత్తరము: గంగప్పకు చెందిన భూమి, దక్షిణము:రాజేంద్రకు చెందిన భూమి.

Description of Lot-5 Property
(As per MODT 8163/2015 and Letter of Continuity dated. 24.10.2016)
(Property belonging to Defendant No.7)

అనంతపురము ఆర్.డి మరియు ఎస్.ఆర్.డి, అనంతపురము మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నెం.12, సర్వే నెం.268, విస్తీర్ణము:ఎసి.1.05 సెంట్లు పైకి ఎసి.0.52 1/2 సెంట్లు పైకి, ఎసి.0.10సెంట్లు ఈ పైకి ఉత్తరము వైపుగా ఎసి.0.04సెంట్లు స్థలము. దీనికి హద్దులు: తూర్పు: సర్వే నెం.267 నందలి కె. నారాయణకు చెందిన స్థలము, పడమర: 80 అడుగుల రోడ్డు, ఉత్తరము: అఫ్రికెంట్‌కు చెందిన ఎసి.0.02సెంట్ల ప్లాటు, దక్షిణము: పి. పుష్పలతకు చెందిన ఎసి.0.06 సెంట్ల విస్తీర్ణము కల ప్లాటు. కొలతలు: తూర్పు-పడమర దక్షిణము వైపుగా:96.5 అడుగులు లేదా 29.2 మీటర్లు, తూర్పు-పడమర ఉత్తరము వైపుగా: 94.6 అడుగులు లేదా 28.6 మీటర్లు, ఉత్తరము-దక్షిణము తూర్పు వైపుగా:26 అడుగులు లేదా 7.8 మీటర్లు, ఉత్తరము - దక్షిణము పడమర వైపుగా : 11 అడుగులు లేదా 3.3 మీటర్లు, మొత్తము విస్తీర్ణము: 196.3 చ॥గలు.

Description of Lot-6 Property
(As per MODT 8165/2015 and Letter of Continuity dated. 24.10.2016)
(Property belonging to Defendant No.3)

అనంతపురము ఆర్.డి శింగనమల ఎస్.ఆర్.డి, చామలూరు గ్రామ పొలములు మరియు గ్రామ పంచాయితి నందుకల ఆస్తి

ఐటమ్ నెం.1: సర్వే నెం.205/2, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.43 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.3.05 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: ఎన్. చితంబర్ కు చెందిన భూమి, పడమర: ఎన్. చితంబర్ కు చెందిన భూమి, ఉత్తరము: ఎన్.దీప కు చెందిన భూమి, దక్షిణము:ఎన్.దీప మరియు గంగప్పలకు చెందిన భూమి.

ఐటమ్ నెం.2: సర్వే నెం.205/2, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.43 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.4.00 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: ఎన్.దీప కు చెందిన భూమి, పడమర:ఎన్.దీప కు చెందిన భూమి, ఉత్తరము: సర్వే నెం. 213నందు ఎన్.దీప కు చెందిన భూమి, దక్షిణము: గంగప్పకు చెందిన భూమి.

ఐటమ్ నెం.3: సర్వే నెం.202, మొత్తము విస్తీర్ణము: ఎసి.19.28 సెంట్లు పైకి, వాస్తవ విస్తీర్ణము: ఎసి.0.94 సెంట్లు. దీనికి హద్దులు: తూర్పు: ఫక్రుద్దీన్ కు చెందిన భూమి, పడమర:రామిరెడ్డికి చెందిన భూమి, ఉత్తరము: ఇదే సర్వే నెం. నందు ఎన్.దీప కు చెందిన భూమి, దక్షిణము: ఫక్రుద్దీన్ కు చెందిన భూమి.

వేలము వివరములు

Lot No.	Date of Auction	Last Date of Bid Submission	Time of Auction	Reserve Price	10% EMD Amount	Bid Increment Amount
Lot No.1	30.04.2026	28.04.2026	02.30 PM To 03.00 PM	Rs. 2,90,00,000/-	Rs. 29,00,000/-	Rs.1,00,000/-
Lot No.2			03.00 PM To 03.30 PM	Rs. 1,17,00,000/-	Rs. 11,70,000/-	Rs.1,00,000/-
Lot No.3			03.30 PM To 04.00 PM	Rs. 89,00,000/-	Rs. 8,90,000/-	Rs.1,00,000/-
Lot No.4			04.00 PM To 04.30 PM	Rs. 87,00,000/-	Rs. 8,70,000/-	Rs.1,00,000/-
Lot No.5			04.30 PM To 05.00 PM	Rs. 74,00,000/-	Rs. 7,40,000/-	Rs.1,00,000/-
Lot No.6			05.00 PM To 05.30 PM	Rs. 78,00,000/-	Rs. 7,80,000/-	Rs.1,00,000/-

తేది.16 మార్చి, 2026న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి & మా ద్వారా జారీచేయడమైనది.

(D V SUBRAHMANYAM)
Recovery Officer, Debt Recovery Tribunal-2,Hyderabad-500001.

03ATP25_03ATP25.qxd 25-03-2026 PM 11:00 Page 1

ఈ వి ఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 25 ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ వి ఎం గోదాము ను పరిశీలించాల్సి న నేపథ్యంలో బుధవారం ఉదయం స్థానిక పాత ఆర్ డి ఓ కార్యాలయం ఆవరణం లో జిల్లా కు సంబంధించిన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 24_7 ప్రతిష్టమైనభద్రత ఉంటుందని ఎటువంటి అపో హాలు వద్దని రాజకీయ నాయకులకు తెలిపారు. అనం తరం అన్దరిసమక్షంలో ఆయా ఈవీఎం గోదాము గదుల తలుపులకు వేసిన సీళ్లను కలెక్టర్ తీయిoచారు. ఆతర్వాతలోపలభద్రపరిచిన ఈవీఎం యంత్రాలతో పాటు గదుల్లో ఉన్న వి.వి. ప్యాట్స్ ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వస్తుసామాగ్రిని భద్రత చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికా రులతో మాట్లాడుతూ గోదాముల వద్ద ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రస్తుత వేసవి కాలంలో పలు జాగ్రత్తలు చేపట్టాలని మరియు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యుత్ సరఫ రా , పోలీసు భద్రత ఇతరత్రా అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ఈవీఎంల ను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి తనిఖీ ముగింపులో సంబంధిత గోదాం గదుల తలుపులకు మరో మారు తాళం వేయించి సీళ్ళు వేసే ప్రక్రియ ముగి సేవరకు ఉండి చివరిగా పర్యవేక్షణ రిజిస్టర్ లో సంతకం చేశారు.

వ్యాపార అవసరాలకు వినియోగించటం చట్ట విరుద్ధం

- తహశీల్దార్ షర్మిల - హోటళ్ళలో ఆకస్మిక దాడులు.. ఆక్రమ గ్యాస్ సిలెండర్లు సీజ్

పామిడి, మార్చి 25 ప్రభాతవార్త

గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను హోటళ్ళు, టీ స్టాల్స్, చికెన్ కబాబ్ సెంటర్లు, వాణిజ్య సముదాయాలు వంటి వ్యాపార అవసరాలకు వినియోగించటం చట్ట విరుద్ధం అని తహశీల్దార్ షర్మిల పేర్కొన్నారు. పట్టణం లోని హోటళ్ళు, టీ స్టాల్స్, చికెన్ కబాబ్ సెటర్లలో బుధవారం తహశీల్దార్ షర్మిల సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు చేపట్టి కమర్శియల్ సిలిండర్ల స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లను వాడుతున్నట్లు గుర్తించి భారత్ గ్యాస్ 5, ఇండియన్ గ్యాస్ 17 సిలిండర్లను సీజ్ చేశారు. కొంతమంది గృహ వినియోగదారులు గ్యాస్ కొరత వస్తుందనే అపోహతో ముందస్తుగా బుకింగ్ చేసుకుం టుండటంతో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఎవరైనా కృతిమ కొరతను సృష్టించి గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్ ద్వార విక్రయిస్తే సంబంధిత వ్యక్తులపై నిత్యవసర వస్తువుల చట్టం 1955 మేరకు చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయటం జరుగుతుందని తహశీల్దార్ షర్మిల హెచ్చరించారు. విఆర్ఓలో బాగ్యమ్మ, గోపాల్‌రెడ్డి, నాగప్ప, సాయి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక దాడుల్లో సీజ్ చేసిన గ్యాస్ సిలిండర్ల వద్ద తహశీల్దార్ షర్మిల

సైన్స్ పరీక్షకు 400 మంది గైరార్హాజరు

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

పదవ తరగతి రెగ్యులర్ పరీక్షలుమార్చి-2026కు సంబంధించి బుధ వారం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుం డా నిర్వహించినట్లు డిఇఒ ఒక ప్రకటనలో తెలిపారు. భౌతికశాస్త్రం పరీక్షకు జిల్లాలో 143 సెంటర్లలో రెగ్యులర్, ప్రైవేట్ అభ్యర్థులు 32485 మంది కిగాను 32085 మంది హాజరైనట్లు తెలిపారు. అందులో 400 మంది గైర్హా జరైనట్లు తెలిపారు. జిల్లాలోని హాజరు 98శాతం జిల్లాలో 10 మంది ఫ్లైయి ంగ్ స్క్వాడ్ బృందాలు, 47 సెంటర్లను, జిల్లా అబ్జర్వర్ 6 పరీక్షా కేంద్రా లను, అసిస్టెంట్ కమిషనర్ 7 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా మొ త్తంలో 60 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో ప్రశాంత వాతావర ణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.ప్రసాద్‌బాబు తెలిపారు.

SBI RASMECC-61058, 2వ అంతస్తు, జూడియో షాపింగ్ మాల్ పైన, కళ్యాదుర్గం రోడ్డు, అనంతపురము - 515 004.

స్వాధీనతా ప్రకటన (స్థిర ఆస్తి కోసం) (అనుబంధం-IV, చట్టం-8(1) క్రింద)

A/C No : 37756704628 (Housing Loan)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురం యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 12-01-2026 తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి ఋణగ్రహీత : శ్రీ పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), తండ్రి మురళి నాయుడు, డి.నం. 2-97, ఫ్లాట్ నం.502, 4వ అంతస్తు, 1వ రోడ్డు, 3వ క్రాస్, అనంతపురం. మరణించిన ఋణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులకు నోటీసు: 1) శ్రీమతి పెండేల సరస్వతి, భర్త పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), రావి వెంకటంపల్లి, యర్రగుంటపల్లె (పో॥), తాడిపత్రి (మండలం & తాలూకా) అనంతపురం జిల్లా-515411. 2) పెండేల తేజశ్వర నాయుడు, తండ్రి పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), రావి వెంకటంపల్లె, యర్రగుంటపల్లె (పో॥), తాడిపత్రి (మండలం & తాలూకా) అనంతపురం జిల్లా-515411, 3) పెండేల దీక్షిత, తండ్రి పెండేల ప్రసాద్ నాయుడు (స్వర్గీయ), రావి వెంకటంపల్లె, యర్రగుంటపల్లె (పో॥), తాడిపత్రి (మండలం & తాలూకా) అనంతపురం జిల్లా-515411 వారిని సదరు నోటీసులో తెలిపిన మొత్తం తేది 12-01-2026 నాటికి రూ. 13,50,037/- (పదమూడు లక్షల యాభై వేల ముప్పైఏడు రూపాయలు మాత్రమే) + లో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున తేది 13-01-2026 నుండి తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥ వాటిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోగా తిరిగి చెల్లించాలని కోరారు.

ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు 20-03-2026 న సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా ఋణగ్రహీత/ గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారం జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా మొత్తం తేది 12-01-2026 నాటికి రూ. 13,50,037/- (పదమూడు లక్షల యాభై వేల ముప్పైఏడు రూపాయలు మాత్రమే) తో కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి 13-01-2026 నుండి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు చార్జీలు మొ॥వి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురం వార్కి లోబడి ఉంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను / గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తికి సంబంధించిన పూర్తి వివరణ:-

అనంతపురం పట్టణం, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో గల; వార్డు నంబర్లు: పాత-2, కొత్త-2, ప్రస్తుత-2, సమీపవు ఇంటి నం. 2-97, T.S.నం. 2254 వద్ద ఉన్న స్థలంలో, "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బిల్డర్స్ అండ్ డెవలపర్స్" వారిచే అభివృద్ధి చేయబడిన "గరుడ హోమ్స్" ప్రాజెక్టులో; మొత్తం 484 చదరపు గజాలు లేదా 404.68 చదరపు మీటర్ల స్థల విస్తీర్ణం నుండి, నాల్గవ అంతస్తులో (స్టిల్ట్ పైన + గ్రౌండ్ + మొదటి + రెండవ + మూడవ అంతస్తులు) నిర్మించబడిన 1050 చదరపు అడుగుల (కారు పార్కింగ్ మరియు అన్ని ఉమ్మడి ప్రాంతాలతో కలిపి) విస్తీర్ణం గల నివాస ఫ్లాట్ నం. 502 కు సంబంధించిన, 17.28 చదరపు గజాలు లేదా 14.45 చదరపు మీటర్ల అవిభక్త స్థల వాటా మొత్తం.

0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాల స్థలానికి కొలతలు:- తూర్పు-పడమర: 66 అడుగులు లేదా 20.12 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 66 అడుగులు లేదా 20.12 మీటర్లు.

0.10 సెంట్లు లేదా 484 చదరపు గజాల స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: స్కావెంజర్ లేన్, దక్షిణం: రోడ్డు, తూర్పు: బుక్కపట్నం కామేశ్వరరావు గారి ఇల్లు, పడమర: వెంకటనారాయణ గారి ఇల్లు.

నాలుగవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 502 కు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 501 తర్వాత ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం, పడమర: ఫ్లాట్ నెం. 503 తర్వాత 6 అడుగుల వెడల్పు గల కారిడార్.

తేది : 20-03-2026
స్థలం : అనంతపురం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RASMECC-61058, అనంతపురం

యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఒక రోజు జాతీయ సింపోజియం బ్రోచర్ విడుదల

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో గణితం, గణాంక శాస్త్రాల ఆధ్వర్యంలో క్వాంటమ్ కంప్యూటింగ్, దాని అనువర్తనాలపై ఏప్రిల్ పదవ తేదీన నిర్వహించనున్న ఒక రోజు జాతీయ సింపోజియం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి బ్రోచర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్వాంటం కంప్యూటింగ్ భవిష్యత్తులో గణితం, గణాంక శాస్త్రాలలో కీలక పాత్ర పోషించబోతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా.ఎన్‌వి.ప్రసాద్ మాట్లాడుతూ..ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న విశిష్ట నిపుణులు, పరిశోధకులు పాల్గొని తమ జ్ఞానాన్ని పంచుకోవాలన్నారు. విద్యార్థులకు ఇది ఒక మంచి వేదికగా ఉండి, వారి విద్యా, పరిశోధన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో ఎ.శ్రీనాథ్, గణితం, గణాంక శాస్త్రాల విభాగాధిపతులు సి.రవికుమార్, యం. శివశంకర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బ్రౌచర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెవెన్యూవల్, పై కరుట్లపల్లిలో అంబరాన్నంటిన సంబరాలు

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

కూడేరు, మార్చి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని కరుట్లపల్లి గ్రామం యందు ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ కేంద్ర ప్రభుత్వం చేసిన శుభ సందర్భముగా గ్రామాల్లో బడుగు బలహీన అభివృద్ధి సంక్షేమం కోసం గత 40 సంవత్సరాల నుం చి ప్రజాసేవ పరమావధిగా సేవలందిస్తూ లక్షల మంది పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఆర్‌డిటి సంస్థ అని ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ఈ సందర్భంగా అన్నారుకేంద్ర ప్రభుత్వం ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏను రెవెన్యూవల్ నిలుపుదల చేయటంతో అనంతపురం జిల్లా వాసులకు ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలను కను మరుగు కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఉద్యమ పోరాటాలు చేశారు. ఉద్యమ పోరాటాలకు ఫలితంగా అనంతపురం జిల్లాలో ఎంపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఆర్డిటి సంస్థ సంబంధించి ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్దరణకై కృషి చేయాలని ప్రస్తావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్లకు అభినందనలు తెలియజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారాలోకేష్ లు ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్‌షాల ఆర్డిటి సంస్థ సేవలు కనుమరు గుతున్నాయని వెంటనే ఆర్‌డిటి సంస్థకు సంబంధించి ఆర్‌డిటి ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్ధరించి ఆర్డిటి సంస్థ సేవల కొనసాగించాలని ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షాలు నిలుపుదలైన ఆర్డిటి సంస్థకు సంబంధించి ఎఫ్‌సిఆర్‌ఏను రెవెన్యూవల్ చేయడంతో ఆర్‌డిటి సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్ లో కొత్త ఆశలు చిగురింపజేసి అనంతపురం జిల్లా పేద ప్రజల జీవితాల్లో సంతోషాన్నినింపారని ఉద్యమ పోరాట నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఓబులమ్మ,ఎస్సీ ఎస్టీ జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి,శ్రీనివాసులు సర్పంచ్ ఓబుల మ్మ గ్రామస్తులు అక్కమ్మ శ్రీలత గంగమ్మ ఎర్రి స్వామి ముత్యాలు ఈశ్వరయ్య జయపురం సంజీవ రాయుడు జాన్ పాల్ తదితరులు ఎస్సీ కాలనీ పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు..

ఫాదర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జేపీసీ నాయకులు

గ్రామంలో భద్రతకు ప్రాధాన్యం..సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మణిదీప్ కాకుమాను

గార్లదిన్నె, మార్చి 25,ప్రభాతవార్త :

గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విన్ మణిదీప్ కాకుమాను గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గాంబ్లింగ్, గంజాయి, దొంగతనాలు, రౌడీ షీటర్లతో పాటు ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల విషయంలో మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద కా ల్స్, మెసేజ్‌లు, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని, బ్యాం క్ వివరాలు పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, లాటరీలు, కేటా యింపు పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌కి ఎట్టి పరిస్థిత ుల్లోనూ స్పందించవద్దని హెచ్చరించారు. గంజాయి విక్ర యాలు, వినియోగం, దొంగతనాలు వంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించా లని సూచించారు.గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేం దుకు ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

సైబర్ నేరాలు, గంజాయి, దొంగతనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

CHANGE OF SURNAME

I, Yerra Obireddy Mallikarjuna Reddy S/o. Yerra Obireddy Narayana Reddy (old name) D.No. 1/1189-63, NGO Colony, Near Old DSP Office, Kadiri, Ananthapuramu, A.P. 515 591. I have changed my Surname from Yerra Obireddy Mallikarjuna Reddy S/o Yerra Obireddy Narayana Reddy (old name) to YERRA OBI REDDY GARI MALLIKARJUNA REDDY S/o YERRAOBIREDDY GARI NARAYANAREDDY (new name). Hence forth, I will beknown as YERRA OBI REDDY GARI MALLIKARJUNA REDDY S/o YERRAOBIREDDY GARI NARAYANAREDDY for all purposes

జగన్మోహన్‌రెడ్డి ని కలిసిన జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి

బుక్కరాయసముద్రం మార్చి 25 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని అనంతపురం జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరికూటి కా టమయ్య,వైయస్సా ర్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎస్ ఆర్ఐ కో కన్వీనర్ ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ వారి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ని జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరికూటి కాటమయ్య కలవడం జరిగింది. అనంతరం నియోజక వర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి ఆయనకు తెలియజేశారు.జగనన్నను కలవడానికి సహకరించిన ఆలూరు సాంబశివారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వరికూటి కాటమయ్య

సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ

మొదటిపేజీ తరువాయి.... మంత్రి అమిత్ షా , కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కేవలం 20నెలల వ్యవధిలోనే ఆర్డీటీ సంస్థ ఎఫ్.సీ.ఆర్.ఏ రెన్యూవల్ సమస్యను పరిష్కరించారు. దాదాపు 2022 నుండి ఈ సమస్యతో ఆర్డీటీ ఇబ్బందిపడుతుంటే జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టలేదు అని అన్నారు. కానీ నేడు మా ప్రభుత్వం సమస్యను పరిష్కరించిన తర్వాత క్రెడిట్ చోరీకి పాల్పడే ప్రయత్నాలు చేయడం నిజంగా సిగ్గుచేటు. జగన్మోహన్ రెడ్డికి ఎదుటి వారి ఆస్తులను, చివరకు కుటుంబ సభ్యుల ఆస్తులను దోచుకునే అలవాటు ఒక్కటే కాదు చివరకు క్రెడిట్ కూడా దోచుకునే అలవాటు ఉందని వైసీపీ నేతలు స్పష్టం చేస్తున్నారు. వైసీపీ పాలనతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.పూర్తిగా నష్టపోయాం. చివరకు ఆర్డీటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు కూడా నష్టపోయాయి ఇబ్బందుల్లోకి నెట్టబడ్డాయి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువమంత్రి నారా లోకేష్ లకు ఆర్డీటీ సంస్థ తరపున, ఉమ్మడి అనంతపురంజిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆర్డీటీకి ఎప్పుడూ ఇదేవిధంగా అండగా ఉండాలని కోరుతున్నాము అని ఎం.ఎస్.రాజు అన్నారు. ఆర్డీటీ సంస్థకు కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం ఎలాంటి ఇబ్బంది ఉండదు అని రుజువైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు ఈ సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజా, మాజీ వైస్ చైర్మన్ ప్రభావతి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. మాజీ సర్పంచ్ చంద్రప్ప. ఐదు మండలాల కన్వీనర్లు.ఐదు మండలాల సింగల్ విండో అధ్యక్షులు. మాజీ కౌన్సిలర్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓబులేసు.నాయకులు, మహిళలు. కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేతల్లో ఆశలు రేకెత్తిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన

మొదటిపేజీ తరువాయి....పునర్విభజన ప్రక్రియ ద్వారా మరో ఒక అసెంబ్లీ స్థానాన్ని, ఎస్సీలకు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన ద్వారా 2029ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు కూడా 33 శాతాన్ని అమలు చేయాలని ఉన్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఎమ్మెల్యేలు కూడా పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన టిడిపి, వైసిపి, జనసేన, బిజెపిలో ఎన్నికల బరిలో దిగాలని ఉత్సాహం ఉన్న అభ్యర్థుల్లో ఆసక్తి చోటు చేసుకుంది. వచ్చే ఎన్నికల్లో బరిలో దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అభ్యర్థులు ఉన్నారు. టిడిపి, వైసిపిలో ఒకే ఫ్యామిలీలోని ఇద్దరు, ముగ్గురు ఎన్నికల బరిలో వేరువేరు స్థానాల నుంచి పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబానికి ఒకరికే టికెట్ అనే నిబంధన తీసుకురావడం ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురురాజకీయ నాయకుల కుటుంబాలకు అవకాశం లేకుండా పోయింది. నియోజకవర్గాల పునర్విభజనతో ఒక కుటుంబం నుంచి ఇద్దరు బరిలో దిగేందుకు టిడిపి, వైసిపిల్లో గట్టి ప్రయత్నం చేసే అవకాశాలు లేకపోలేదు. ఇదే సమయంలో ఒక్కో అసెంబ్లీ స్థానంలో పలు నియోజకవర్గాల్లో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు ఉండటంతో వచ్చే ఎన్నికల్లో టికెట్ సంపాదించుకుని ప్రజా తీర్పును పొందాలని ఉవ్విళ్లు ఊరుతున్నారు. ఎన్నికల్లో డబ్బే ప్రధానమని రాజకీయ పార్టీలు భావిస్తుండటంతో డబ్బు సంపాదించుకునేందుకుని ఎన్నికల బరిలో దిగాలని ఆలోచించే నాయకులు కూడా ఉన్నారు. గత ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఒకవైపు పార్టీకి పార్టీ ఫండ్ ఇచ్చి మరోవైపు ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేసేందుకు ప్రయత్నించిన ధనవంతులు ఎన్నికల్లోకి వచ్చి పార్టీ కోసం అవిశ్రాంతంగా కష్టపడే వారికి టికెట్లు లేకుండా చేసిన విషయం కూడా కొన్ని నియోజకవర్గాల్లో ఉంది. ఇకపోతే నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 స్థానాల నుంచి 21 స్థానాలు ఎలా చేస్తారో ఏఏ మండలాలు కలిపి ఒక నియోజకవర్గం అయ్యే అవకాశం ఉందని నేతల్లో ఉత్కంఠ నెలకొంది. నియోజకవర్గాల పునర్విభజనలో పలానా మండలాలు, పలో నియోజకవర్గం అయ్యే అవకాశం ఉందని సోషల్ మీడియాలో జరు గుతున్న ప్రచారాన్ని ఎవరి లెక్కలు వారివేనని అధికారికంగా ఎవరూ ధృవీకరించడం లేదు. ఎవరికి అనుకూలంగా వారు గెస్ చేసి పలు నియోజకవర్గాల్లో పలు మండలాలు ఉండవచ్చని చెబుతున్నారని అధికారికంగా ప్రకటించే వరకు అన్ని రూమర్సే అని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కొత్తగా నల్లమాడ, ముదిగుబ్బ, ఆత్మకూరు, గుత్తి, అనంతపురం రూరల్, కొత్త నియోజకవర్గాలు అయ్యే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. నియోజకవర్గానికి 1.60 లక్షల ఓట్లు ఉండాలని ప్రతిపాదిస్తే జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో ఎక్కడెక్కడ ఓట్లు ఎక్కువగా ఉన్నాయో ఆ అసెంబ్లీ స్థానాల్లో మండలాలను బయటికి పంపే అవకాశం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మవరం కొత్తగా లోక్ సభ స్థానం అయ్యే అవకాశం కనిపిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉన్న టిడిపి, వైసిపిలో ద్వితీయ శ్రేణి నాయకులు, గతంలో టికెట్టు దక్కని అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి అయితే నేతల ఎత్తులు పై ఎత్తులు వేసే అవకాశం ఉంది.

అమ్మకపు ప్రకటన సహిత ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థికసేవల శాఖ.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్.

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్: 040-24756467

ఆర్.పి.నెం.12 ఆఫ్ 2024 తేది:16.03.2026

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల బకాయిల వసూళ్ళ చట్టం, 1993తో చదవబడుతూ ఆదాయపుపన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్స్ 38,52(2) క్రింద అమ్మకపు ప్రకటన.

(సిహెచ్ 1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (ఇంతకు పూర్వము కార్పొరేషన్ బ్యాంక్), బ్రాంచి కార్యాలయము: 4/659, చింతల రాయునిగుడి వీధి, తాడిపత్రి, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515411.
ప్రాతినిధ్యము వహిస్తున్నది అధీకృత అధికారి. **సర్టిఫికెట్ హోల్డర్.**

(సిడి 1) మాలపాటి భాస్కర్ నాయుడు, తండ్రి: కొండప్ప, ఆర్/ఒ. హెచ్.ఎన్.ఒ.15/229, కమలా నగర్, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515001

(సిడి 2) పతకమూరి సుజాత, భర్త:పి. నాగరాజు, ఆర్/ఒ. 11-512, అరవింద నగర్, నార్పల గ్రామము, షెపర్డ్ స్కూల్ దగ్గర, అనంతపురము, ఆంధ్రప్రదేశ్6515001. **సర్టిఫికెట్ డెటార్స్.**

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 ప్రకారము ఋణ బకాయిల వసూలు యొక్క సెక్షన్ 19(22) క్రింద గౌ॥ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ ద్వారా ఆర్.పి.నెం.12/2024, తేది:10.01.2024తో జారీ చేసిన రికవరి సర్టిఫికేట్.
ఆదాయపు పన్ను చట్టం, 1961లోని 2వ మరియు 3వ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్ నందు వడ్డీ, వ్యయాలు వగైరాలతో రూ॥54,73,519 (అక్షరాల యాభై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల పంతొమ్మిది మాత్రమే) యొక్క ఆర్.పి నెం.12/2024 నందు రికవరీ ప్రొసీడింగ్స్ ను దిగువ సంతకందారు చేపట్టడం జరిగింది. రికవరీ సర్టిఫికెట్ యొక్క సంతృప్తి మేరకు జోడించబడిన షెడ్యూలునందు వివరించిన తనఖా పెట్టిన/జతపరచిన ఆస్తి యొక్క విక్రయం కొరకు ఆదేశించడం జరిగింది. గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డి.ఆర్.టి వారి ద్వారా జారీ చెయ్యబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం (ఇదివరకే వసూలు చెయ్యబడిన ఏదేని మొత్తం మినహాయించి) తేది.30.04.2026నాటికి (విక్రయం కొరకు నిర్ణయించిన తేది) మాలపాటి భాస్కర్ నాయుడు మరియు ఇతరుల నుండి రూ॥54,73,519 (అక్షరాల యాభై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల పంతొమ్మిది మాత్రమే) (డిక్రీ మొత్తము) మరియు వడ్డీ, వ్యయం బకాయి కలదు. వ్యయాలు చెయ్యబడిన ఏదేని ఆదేశం యొక్క గైర్హాజరు నందు సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.
కావున సదరు ఆస్తులను వాయిదా కొరకు తదుపరి ఎటువంటి ఉత్తర్వు జారీ చేయని పక్షములో ఇ-వేలం ద్వారా తేది.30.04.2026న సదరు ఆస్తి అమ్మబడును మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ద్వారా వెబ్‌సైట్ www.baanknet.com ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. సంప్రదించవలసిన నెంబర్:8291220220, మెయిల్ ఐడి:support.baanknet@psballiance.com. మరిన్ని వివరముల కొరకు సంప్రదించండి: Mr. శివ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిపత్రి బ్రాంచి, మొబైల్ నెం.8332879099, మెయిల్ ఐడి:ubin0805521@unionbankofindia.bank
వేలం అమ్మకమునకు సంబంధించిన ఆస్తుల యొక్క టైటిల్ గురించి, ఇటీవలి ఋణముల సర్టిఫికెట్ మరియు టైటిల్ డీడ్స్ యొక్క కాపీల కొరకు షెడ్యూల్ ఆస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంతట వారే తనిఖీ చేసుకొనవలెను.

నియమ నిబంధనలు

1. సదరు స్థిరాస్తిని షెడ్యూల్‌లో తెలిపిన విధంగా అమ్మబడును.
2. సదరు ఆస్తులను రిజర్వు ధరలు: Lot No.1.Rs.7,00,000/- Lot No.2. Rs.36,00,000/- తగ్గకుండా అమ్మబడును.
3. సదరు ఆస్తులను తేది.30.04.2026న వేలం వేయబడును.
4. అమ్మకము గురించి ఏ అధికారి లేదా ఇతర వ్యక్తులకు నిర్వహించుటకు ఎటువంటి అధికారము లేదు. అయినప్పటికి ప్రత్యక్షముగా గాని లేదా పరోక్షముగా గాని ఆస్తిపై వారి ఆసక్తి సేకరణలు కొరకు బిడ్డు దాఖలు చేయవచ్చును మరియు ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్, 1962 లో పొందుపరచిన రూల్స్ ప్రకారము మరియు ఆదాయపన్ను చట్టం 1961లోని 2వ షెడ్యూల్లో పొందుపరచిన నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడును.
5. ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగంగా బిడ్డు దాఖలు చేయుటకు ముందుగానే ధరఖాస్తు ఫారము మరియు ప్రొసీడర్, వేలం అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు మా వెబ్‌సైట్ www.baanknet.com ను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.
6. ఈ క్రింది సంతకముదారుకు తెలిసిన సమాచారము మేరకు షెడ్యూల్ అనుబంధములోని వివరములను పొందుపరిచినారు. కానీ ఈ ప్రకటనలో ఏవైన తప్పులు లేదా అసంబద్ధత లేదా తీసివేతలు ఉన్నచో క్రింది సంతకముదారు జవాబుదారి కాదు.
7. రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు మొత్తమును దాఖలు చేసిన అతనినే బిడ్డు దాఖలు చేయుటకు చట్టబద్ధ అర్హత కలిగినట్లుగా సూచించి ఆస్తి అత్యధిక బిడ్డరునే ఆస్తి యొక్క కొనుగోలుదారుగా ప్రకటించబడును. అత్యధిక బిడ్డు స్వీకరించుటకు ఈ క్రింది సంతకముదారు పూర్తి హక్కులు కలిగియుండురు. అలాగే ఆఫరు చేసిన మొత్తము స్పష్టముగా తగిన మొత్తమునకు సరిపోనిచో తిరస్కరించుటకు కూడా హక్కులు కలవు.
8. రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ముగా తేది.28.04.2026 కన్నా ముందుగా RTGS/NEFT/Funds Transfer ద్వారా ఖాతా నెం.311221980050000 ఖాతా పేరు:Inward RTGS Account, IFSC Code:UBIN0931128 కు బిడ్డరు ద్వారా జమచేయవలెను లేదా రిజిస్ట్రార్, డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి పేరును డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా కూడా చెల్లించవచ్చును.
9. విజేత బిడ్డరు కొనుగోలు ఖరారైన తరువాత 10% ధరావత్తును సర్దుబాటు చేసిన తరువాత మరుసటి దినము మ॥3.00 గం॥లలోగా పైన తెలిపిన పేరా 8 లోని వివరముల ప్రకారం సదరు ఖాతాకు 25% వెంటనే చెల్లించవలెను. ఒక వేళ మరుసటి దినము సెలవు దినము లేదా ఆదివారము అయినచో ఆ మరుసటి దినమున చెల్లించవచ్చును. మిగిలిన 75% మొత్తమును వేలం తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవచ్చును.
10. పైన తెలిపిన వాటికి అదనముగా రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారికి రూ.1000/- వరకు 2% మరియు రూ॥1000/-ని మించినచో 1% ను రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి పేరున డిడి ద్వారా పౌండేజ్‌ఫీజుగా చెల్లించవలెను.
11. ఒక వేళ నిర్ణీత సమయములోగా డిపాజిట్ మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అమ్మకము యొక్క ఖర్చులను మినహాయించిన తరువాత ఈ క్రింది సంతకముదారు సరిఅయినదే అని భావించినచో ప్రభుత్వమునకు పూర్తిగా రద్దు చేసి మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తిపై అన్ని హక్కులను రద్దు చేసి లేదా కొంత మొత్తమును రద్దు చేసి తిరిగి అమ్మబడును. అట్టి సమయములో తాజాగా అమ్మకపు నోటీసును జారీ చేసి ఆస్తిని తిరిగి అమ్మబడును.
12. కొనుగోలుదారు ఆస్తి యొక్క బిడ్డింగ్ సమయములో వర్తించు చట్టబద్ధ నిబంధనలను పాటించవలెను. అట్టి ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే నిబంధనపై అమ్మబడును. బిడ్డర్లు చట్టబద్ధ బకాయిలు అనగా పన్నులు లేదా ఛార్జీలు, ఋణములు, యాజమాన్యం గురించి వారంతట వారే క్షుణ్ణముగా తనిఖీ చేసుకొనవలెను. బిడ్డు దాఖలుకు పూర్వమే బిడ్డర్లు వారంతటవారే తనిఖీ చేసుకొన్నట్లుగా భావించెదము.
13. సదరు ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే నిబంధనపై అమ్మబడును.
14. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా వేలము వాయిదా వేయుటకు లేదా అసంబద్ధ కారణములు ఉన్నట్లు భావించినచో అన్ని లేదా కొన్ని బిడ్డు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు ఈ క్రింది సంతకందారుకు పూర్తి హక్కులు కలవు.

అమ్మకమునకు ఉంచిన స్థిరాస్తి వివరణ

Description of Lot-1 property

అనంతపురము ఆర్.డి మరియు శింగనమల ఎస్.ఆర్.డి, చాములూరు గ్రామ పొలములు చాములూరు పంచాయితి పరిధి, సర్వే నెం.205, ఎ.సి.1.18 హెచ్.ఎస్.0.475 దీనికి హద్దులు: తూర్పు: చెరీష్ క్రియేషన్స్, దక్షిణము: ఎన్. రాజేంద్రకు చెందిన భూమి. పడమర: ఎమ్. హైమావతికి చెందిన భూమి, ఉత్తరము: పి. నాగరాజుకు చెందిన భూమి,

Description of Lot-2 property

అనంతపురము రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురము సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురము పరిధి, సర్వే నెం.266, ఎసి.4.68 ఇందులో ఎసి.3.48 నందు ఎసి.0.06.5, ప్లాటు నెం.101 నందు ఎసి.0.0.2, హెచ్.ఎస్.0.008. హద్దులు: తూర్పు: సర్వే నెం.267, దక్షిణము: స్వర్గీయ ఇమామ్ సాబ్‌కు చెందిన ప్లాటు, పడమర: 80 అడుగుల రోడ్డు, ఉత్తరము: డోర్.నెం.12-674/ఎ.ఎ నందు కల ఇల్లు.

వేలము వివరములు

లాట్ నెం.	వేలం తేది	బిడ్ దాఖలు చేయడానికి ఆఖరు తేది	వేలం సమయం	రిజర్వు ధర	10% EMD మొత్తము	Bid Increment మొత్తము
Lot No.1	30.04.2026	28.04.2026	01.00 PM To 01.30 PM	Rs. 7,00,000/-	Rs. 70,000/-	Rs.25,000/-
Lot No.2			01.30 PM To 02.00 PM	Rs. 36,00,000/-	Rs. 3,60,000/-	Rs.50,000/-

తేది.16 మార్చి, 2026న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి & మా ద్వారా జారీచేయడమైనది.

(D V SUBRAHMANYAM)
Recovery Officer, Debt Recovery Tribunal-2, Hyderabad-500001.

అమ్మకపు ప్రకటన సహిత ఇ-వేలం

భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థికసేవల శాఖ.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్.

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్-500001, ఫోన్: 040-24756467

ఆర్.పి.నెం.14 ఆఫ్ 2024 తేది:16.03.2026

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల బకాయిల వసూళ్ళ చట్టం, 1993తో చదవబడుతూ ఆదాయపుపన్ను చట్టం, 1961లోని రెండవ షెడ్యూల్ యొక్క రూల్స్ 38,52(2) క్రింద అమ్మకపు ప్రకటన.

(సిహెచ్ 1) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (ఇంతకు పూర్వము కార్పొరేషన్ బ్యాంక్), బ్రాంచి కార్యాలయము: 4/659, చింతల రాయునిగుడి వీధి, తాడిపత్రి, అనంతపురము, ఆంధ్రప్రదేశ్-515411. ప్రాతినిధ్యము వహిస్తున్నది అధీకృత అధికారి. **సర్టిఫికెట్ హోల్డర్.**

(సిడి 1) పతకమూరి భరత్ కుమార్, తండ్రి:పి. దామోదర ప్రసాద్, ఆర్/ఒ. 11-512, అరవింద నగర్, నార్పల గ్రామము, షెపర్డ్ స్కూల్ దగ్గర, అనంతపురము, ఆంధ్రప్రదేశ్6515001.

(సిడి 2) నూతనపాటి దీప, భర్త:ఎన్. చితంబర్, ఆర్/ఒ. 11-512, అరవింద నగర్, నార్పల గ్రామము, షెపర్డ్ స్కూల్ దగ్గర, అనంతపురము, ఆంధ్రప్రదేశ్6515001.
డోర్.నెం.6-5-486, శ్రీ నిలయం, జస్టిస్ ఎమ్. రంగారెడ్డి ఇల్లు, 1వ ఫ్లోరు, రామనగర్ బ్రిడ్జి దగ్గర, అనంతపురము-515004 **సర్టిఫికెట్ డెటార్స్.**

బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 ప్రకారము ఋణ బకాయిల వసూలు యొక్క సెక్షన్ 19(22) క్రింద గౌ॥ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ ద్వారా ఆర్.పి.నెం.14/2024, తేది:11.01.2024తో జారీ చేసిన రికవరి సర్టిఫికేట్.
ఆదాయపు పన్ను చట్టం, 1961లోని 2వ మరియు 3వ షెడ్యూల్స్ మరియు పైన తెలిపిన రికవరీ సర్టిఫికెట్ నందు వడ్డీ, వ్యయాలు వగైరాలతో రూ॥55,52,863 (అక్షరాల యాభై ఐదు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల అరవై మూడు మాత్రమే) యొక్క ఆర్.పి నెం.14/2024 నందు రికవరి ప్రొసీడింగ్స్ ను దిగువ సంతకందారు చేపట్టడం జరిగింది. రికవరి సర్టిఫికెట్ యొక్క సంతృప్తి మేరకు జోడించబడిన షెడ్యూలునందు వివరించిన తనఖా పెట్టిన/జతపరచిన ఆస్తి యొక్క విక్రయం కొరకు ఆదేశించడం జరిగింది. గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డి.ఆర్.టి వారి ద్వారా జారీ చెయ్యబడిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం (ఇదివరకే వసూలు చెయ్యబడిన ఏదేని మొత్తం మినహాయించి) తేది.30.04.2026నాటికి (విక్రయం కొరకు నిర్ణయించిన తేది) పతకమూరి భరత్ కుమార్ మరియు ఇతరుల నుండి రూ॥55,52,863 (అక్షరాల యాభై ఐదు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల అరవై మూడు మాత్రమే) (డిక్రీ మొత్తము) మరియు వడ్డీ, వ్యయం బకాయి కలదు. వ్యయాలు చెయ్యబడిన ఏదేని ఆదేశం యొక్క గైర్హాజరు నందు సదరు ఆస్తి ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.
కావున సదరు ఆస్తులను వాయిదా కొరకు తదుపరి ఎటువంటి ఉత్తర్వు జారీ చేయని పక్షములో ఇ-వేలం ద్వారా తేది.30.04.2026న సదరు ఆస్తి అమ్మబడును మరియు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ద్వారా వెబ్‌సైట్ www.baanknet.com ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. సంప్రదించవలసిన నెంబర్:8291220220, మెయిల్ ఐడి:support.baanknet@psballiance.com. మరిన్ని వివరముల కొరకు సంప్రదించండి: Mr. శివ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిపత్రి బ్రాంచి, మొబైల్ నెం.8332879099, మెయిల్ ఐడి:ubin0805521@unionbankofindia.bank
వేలం అమ్మకమునకు సంబంధించిన ఆస్తుల యొక్క టైటిల్ గురించి, ఇటీవలి ఋణముల సర్టిఫికెట్ మరియు టైటిల్ డీడ్స్ యొక్క కాపీల కొరకు షెడ్యూల్ ఆస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వారంతట వారే తనిఖీ చేసుకొనవలెను.

నియమ నిబంధనలు

1. సదరు స్థిరాస్తిని షెడ్యూల్‌లో తెలిపిన విధంగా అమ్మబడును.
2. సదరు ఆస్తులను రిజర్వు ధరలు: Lot No.1.Rs.6,00,000/- Lot No.2. Rs.80,00,000/- తగ్గకుండా అమ్మబడును.
3. సదరు ఆస్తులను తేది.30.04.2026న వేలం వేయబడును.
4. అమ్మకము గురించి ఏ అధికారి లేదా ఇతర వ్యక్తులకు నిర్వహించుటకు ఎటువంటి అధికారము లేదు. అయినప్పటికి ప్రత్యక్షముగా గాని లేదా పరోక్షముగా గాని ఆస్తిపై వారి ఆసక్తి సేకరణలు కొరకు బిడ్డు దాఖలు చేయవచ్చును మరియు ఆదాయపు పన్ను సర్టిఫికెట్ ప్రొసీడింగ్స్ రూల్స్, 1962 లో పొందుపరచిన రూల్స్ ప్రకారము మరియు ఆదాయపన్ను చట్టం 1961లోని 2వ షెడ్యూల్లో పొందుపరచిన నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడును.
5. ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగంగా బిడ్డు దాఖలు చేయుటకు ముందుగానే ధరఖాస్తు ఫారము మరియు ప్రొసీడర్, వేలం అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు మా వెబ్‌సైట్ www.baanknet.com ను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.
6. ఈ క్రింది సంతకముదారుకు తెలిసిన సమాచారము మేరకు షెడ్యూల్ అనుబంధములోని వివరములను పొందుపరిచినారు. కానీ ఈ ప్రకటనలో ఏవైన తప్పులు లేదా అసంబద్ధత లేదా తీసివేతలు ఉన్నచో క్రింది సంతకముదారు జవాబుదారి కాదు.
7. రిజర్వు ధరకు తగ్గకుండా బిడ్డు మొత్తమును దాఖలు చేసిన అతనినే బిడ్డు దాఖలు చేయుటకు చట్టబద్ధ అర్హత కలిగినట్లుగా సూచించి ఆస్తి అత్యధిక బిడ్డరునే ఆస్తి యొక్క కొనుగోలుదారుగా ప్రకటించబడును. అత్యధిక బిడ్డు స్వీకరించుటకు ఈ క్రింది సంతకముదారు పూర్తి హక్కులు కలిగియుండురు. అలాగే ఆఫరు చేసిన మొత్తము స్పష్టముగా తగిన మొత్తమునకు సరిపోనిచో తిరస్కరించుటకు కూడా హక్కులు కలవు.
8. రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్ముగా తేది.28.04.2026 కన్నా ముందుగా RTGS/NEFT/Funds Transfer ద్వారా ఖాతా నెం.311221980050000 ఖాతా పేరు:Inward RTGS Account, IFSC Code:UBIN0931128 కు బిడ్డరు ద్వారా జమచేయవలెను లేదా రిజిస్ట్రార్, డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి పేరును డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా కూడా చెల్లించవచ్చును.
9. విజేత బిడ్డరు కొనుగోలు ఖరారైన తరువాత 10% ధరావత్తును సర్దుబాటు చేసిన తరువాత మరుసటి దినము మ॥3.00 గం॥లలోగా పైన తెలిపిన పేరా 8 లోని వివరముల ప్రకారం సదరు ఖాతాకు 25% వెంటనే చెల్లించవలెను. ఒక వేళ మరుసటి దినము సెలవు దినము లేదా ఆదివారము అయినచో ఆ మరుసటి దినమున చెల్లించవచ్చును. మిగిలిన 75% మొత్తమును వేలం తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవచ్చును.
10. పైన తెలిపిన వాటికి అదనముగా రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారికి రూ.1000/- వరకు 2% మరియు రూ॥1000/-ని మించినచో 1% ను రిజిస్ట్రార్ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి పేరున డిడి ద్వారా పౌండేజ్‌ఫీజుగా చెల్లించవలెను.
11. ఒక వేళ నిర్ణీత సమయములోగా డిపాజిట్ మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అమ్మకము యొక్క ఖర్చులను మినహాయించిన తరువాత ఈ క్రింది సంతకముదారు సరిఅయినదే అని భావించినచో ప్రభుత్వమునకు పూర్తిగా రద్దు చేసి మరియు విఫలమైన కొనుగోలుదారుడు ఆస్తిపై అన్ని హక్కులను రద్దు చేసి లేదా కొంత మొత్తమును రద్దు చేసి తిరిగి అమ్మబడును. అట్టి సమయములో తాజాగా అమ్మకపు నోటీసును జారీ చేసి ఆస్తిని తిరిగి అమ్మబడును.
12. కొనుగోలుదారు ఆస్తి యొక్క బిడ్డింగ్ సమయములో వర్తించు చట్టబద్ధ నిబంధనలను పాటించవలెను. అట్టి ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే నిబంధనపై అమ్మబడును. బిడ్డర్లు చట్టబద్ధ బకాయిలు అనగా పన్నులు లేదా ఛార్జీలు, ఋణములు, యాజమాన్యం గురించి వారంతట వారే క్షుణ్ణముగా తనిఖీ చేసుకొనవలెను. బిడ్డు దాఖలుకు పూర్వమే బిడ్డర్లు వారంతటవారే తనిఖీ చేసుకొన్నట్లుగా భావించెదము.
13. సదరు ఆస్తిని ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో అది అలానే నిబంధనపై అమ్మబడును.
14. ఎటువంటి ముందస్తు కారణము తెలుపకుండా వేలము వాయిదా వేయుటకు లేదా అసంబద్ధ కారణములు ఉన్నట్లు భావించినచో అన్ని లేదా కొన్ని బిడ్డు స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు ఈ క్రింది సంతకందారుకు పూర్తి హక్కులు కలవు.

అమ్మకమునకు ఉంచిన స్థిరాస్తి వివరణ

Description of Lot-1 property

అనంతపురము ఆర్.డి మరియు శింగనమల ఎస్.ఆర్.డి, చాములూరు గ్రామ పొలములు చాములూరు పంచాయితి పరిధి, సర్వే నెం.204, ఎసి.15.89 ఇందులో ఎసి.1.75 , ఎ.సి.1.00 (డాక్యుమెంట్ నెం.932/2015 ఎస్.ఆర్.ఓ. శింగనమల) దీనికి హద్దులు: తూర్పు: దీపకు చెందిన భూమి, పడమర: సర్వే నెం.204, ఉత్తరము: నడిమిరెడ్డి ఈరన్నకు చెందిన భూమి, దక్షిణము: దీపకు చెందిన భూమి.

Description of Lot-2 property

అనంతపురము రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురము సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, అనంతపురము పరిధి, మున్సిపల్ కార్పొరేషన్, వార్డు: ప్రస్తుతము:11, టి.ఎస్ నెం.2679/5 మరియు 2680/5 ఎసి.0.05 3/4, హెచ్.ఎస్.0.023, పాత ప్లాటు నెం.25, కొత్త ప్లాటు నెం.27, ఎల్.పి నెం. పాత.504/1979, కొత్త :227/1981 దీనికి హద్దులు: తూర్పు: పాత ప్లాటు నెం.23, కొత్త ప్లాటు నెం.22, పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఉత్తరము: పాత ప్లాటు నెం.20, కొత్త ప్లాటు నెం.26,24, , దక్షిణము:పాత ప్లాటు నెం.26, కొత్త ప్లాటు నెం.28.

వేలము వివరములు

లాట్ నెం.	వేలం తేది	బిడ్ దాఖలు చేయడానికి ఆఖరు తేది	వేలం సమయం	రిజర్వు ధర	10% EMD మొత్తము	Bid Increment మొత్తము
Lot No.1	30.04.2026	28.04.2026	11.00 AM To 11.30 AM	Rs. 6,00,000/-	Rs. 60,000/-	Rs.25,000/-
Lot No.2			11.30 AM To 12.00 Noon	Rs. 80,00,000/-	Rs. 8,00,000/-	Rs.1,00,000/-

తేది.16 మార్చి, 2026న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలు వేసి & మా ద్వారా జారీచేయడమైనది.

(D.V Subrahmanyam)
Recovery Officer, Debt Recovery Tribunal-2, Hyderabad-500001.

04ATP25_04ATP25.qxd 25-03-2026 PM 11:07 Page 1

ఏపీ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యంఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 25, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర అభివృద్ధికి నాంది పలుకుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచంలో ఉన్న ప్రముఖ కంపెనీలు గూగుల్, రిలయన్స్, క్వాంటమ్ వ్యాలీ వంటి పరిశ్రమలు ఏపీకి రావడం తో అభివృద్ధికి అది మలుపు రాయిగా నిలుస్తుందన్నారు. ఇదే పారిశ్రామిక ప్రగతికి సూచిక అన్నారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మిం చబోతుండటం రాష్ట్రానికే గర్వ కారణమన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్ర బాబు నాయుడు తోనే సాధ్యమన్నారు. వెనుక బడిన ఉత్తరాంధ్రలో యు వతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుం దన్నా రు. ఈ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రి యల్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని, పోర్ట్ కనెక్టి విటీ, రహదారి, రైల్వే సదుపా యాలు మెరుగు పడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతు ంద న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్య మం త్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవతో పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయన్నారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సాఫ్ట్‌వేర్ రూపకర్త చాంద్ హాఫీజ్‌ను అభినందించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

సాఫ్ట్‌వేర్ రూపకర్త చాంద్ హాఫీజ్ నవాజ్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అభినందించారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చాంద్ హాఫీజ్ నవాజ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చాంద్ హాఫీజ్ నవాజ్ మాట్లాడుతూ తాను డెన్ బీ, బీన్ లీ, బొటానిక కంపెనీలకు సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్ అందించినట్లు తెలిపారు. ఇండియన్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌కు కూడా సేవలు అందించినట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే జె.సి అశ్మి త్‌రెడ్డి మాట్లాడుతూ చాంద్ హాఫీజ్ నవాజ్ చేస్తున్న సేవలను అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. బీటెక్ చదువుతూనే స్టార్టప్ ప్రారంభించాలనే ఆలోచన ఉంటే తనను కలవాలని ఎమ్మెల్యే సూచించారు.

చాంద్ హాఫీజ్ నవాజ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే జె.సి

సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ చొరవతో ఏపికి ప్రపంచ స్థాయి పరిశ్రమలు
- మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మార్చి 25 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్య, ఐటి శాఖ మంత్రి యువనాయకుడు నారాలోకేష్ ప్రత్యేక చొరవతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచ స్థాయి పరిశ్రమలు వస్తున్నాయని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి నాయకులు శంకుస్థాపన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసి ఒక ప్రపంచ స్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌లు శంకుస్థాపన చేశారన్నారు. దేశంలోనే అతి పెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒక్కటైన మీ ప్రాజెక్టు సుమారు 1,35,965 కోట్ల పెట్టుబడితో అతి పెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుండటంతో రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. దీంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు.

వెనుకబడిన ఉత్తరాంధ్రలో యువతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుందని మీ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందు తుందని, పోర్టు కనెక్టివిటీ రహదారి, సదుపా యాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపే తం అవుతుం దన్నారు. ఈ విషయాన్ని జగన్ జీర్ణించుకోలేక ప్రతిసారి క్రెడిట్ చోర్ అంటారని, అతని తీరు చూస్తుంటే దొంగే దొంగ అన్నట్టుంది అన్నారు. తం డ్రి అధికారిన్ని అడ్డంపెట్టుకుని లక్షల కోట్లు దోచుకుని అధికారంలోకి వచ్చాక దోపిడికి పాల్పడ్డాక జగన్ క్రెడిట్ చోరీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎవరైనా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలంటే భయపడే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌లు ఇంత పెద్ద ఎత్తున ఆంధ్ర ప్రదేశ్ వైపు ప్రపంచ స్థాయి కంపెనీలు చూస్తున్నాయంటే చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల, మంత్రి నారాలోకేసుల మీద నమ్మకమే అని కందికుంట తెలిపారు. సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు, మాజీ కౌన్సిలర్ సిప ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

విదేశీ పక్షుల సంరక్షణకు పటిష్ట చర్యలు - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

చిలమత్తూరు, మార్చి 25 ప్రభాతవార్త

విదేశీ పక్షుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. బుధ వారం ఆయన చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు 15 వేల కిలోమీటర్ల దూరం నుండి వచ్చే సైబీరియన్ పక్షులకు అవసరమైన ఆహారం, నీరు సమకూరుస్తామన్నారు. చెట్లపై నుంచి కింద పడే పక్షి పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక సంరక్షకుడిని నియమించామన్నారు. పక్షి పిల్లలకు మెరుగైన చికిత్స, ఆహారం అందించేందుకు నిపుణులైన యానిమల్ ప్రొటెక్షన్ ఎన్జీఒలతో సమన్వయం చేస్తున్నామన్నారు. వీరాపురం, వెంకటాపురం, చిలమత్తూరు సప్లై ఛానల్స్ పూడిక వల్ల నీటి ఎద్దడి కలగకుండా, వెంటనే పూడికతీత పనులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. పుట్టపర్తి, లేపాక్షి సందర్శించే పర్యాటకులు వీరాపురానికి కూడా వచ్చేలా ప్రత్యేక బస్సు సౌకర్యాలు, ఇతర మార్గాలను పరిశీలి స్తున్నామన్నారు. సందర్శకులు పక్షులను వీక్షించేందుకు వీలుగా ఇప్పటికే వాచ్ టవర్ (క్లాక్‌టవర్) ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తుల సహకారంతో ఈ పక్షుల విడిది కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి చక్రపాణి, జెడ్‌పి డిప్యూటీ సీఈఓ వెంకట సుబయ్య, డీపీఓ సమత, మత్స్యకార ఏడీ చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యాంప్రసాద్



చెట్లపై వున్న సైబీరియన్ పక్షులు



పక్షులను వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల కి ప్రభుత్వం పూర్తి స్థాయిలో లబ్ధి - జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 25 ప్రభాతవార్త

షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను, లబ్ధిని నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖచ్చితంగా పూర్తి స్థాయిలో ఖర్చు చేసేలా చూడాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీలకు, ఎస్టీలకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆయా శాఖల కింద మంజూరైన నిధుల్లో ప్రాధాన్యతగా ఎస్సీ, ఎస్టీ నిధులను ఖర్చు పెట్టాలని, ఖర్చు పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నగరపాలక సంస్థ, ఇతర మున్సిపాలిటీల పరిధి లో అభివృద్ధి పనుల్లో ముందుగా ఆయా ప్రాంతాల్లో పనులు చేపట్టాలని, పనులు పూర్తయ్యాక బిల్లులు అప్లోడ్ లో కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ప్రకారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఇళ్ల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జనాభాకు అనుగుణంగా మంజూరులు ఇవ్వాల న్నారు. స్త్రీనిధి కింద రుణాల మంజూరు చేయాలని, కొత్త సామాజిక పెన్షన్ల మంజూరు సమయంలో ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీ వద్ద అవగాహన కల్పిం చాలని, సదరం క్యాంపులపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉపాధి పథకం కింద నమోదు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు పని కల్పించాలని, ఇందులో చేరుకున్న లక్ష్యం తక్కువగా ఉందని, ఎక్కువ స్థాయిలో పనులు కల్పించాలని, ఈ విషయమై క్షేత్రస్థాయి లో ఏపీఓలకు నిత్యం అవగాహన కల్పించాలని, ప్రతి వారం పనుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షి యల్ పాఠశాలలు , హాస్టళ్లలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలు చేయాలని, వచ్చే మూడు నెలల్లోగా అన్ని గురుకులాలు, కేజీబీవీఎస్, మోడల్ స్కూళ్లు మరియు ఇతర సంక్షేమ హాస్టళ్లలో జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ సీఈవో సమన్వయం చేసుకోవాలని సంబంధించి ప్రతిపా దనలు నెల రోజుల్లోగా పంపించాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జెడి మరియు బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జెడ్పి సీఈవో శివశంకర్, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఎటువంటి ఆలస్యం కాకుండా అనుమతులు మంజూరు చేయండి : జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 25, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఎటువంటి ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖల అనుమతులను వెంటనే మంజూరు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోనీ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక అనుమతులు, ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఈ పి సి) సమీక్షా సమావేశం జరిగింది. గత ఏడాది విశాఖపట్నం గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న ఒప్పందాల పురోగతిని సమీక్షించారు. ఆ పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూకేటాయింపులు, ఇతర సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా వ్యర్థ పదార్థాలను ఉపయోగించి కొత్త ఉత్పత్తులను తయారు చేసే పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక పాలసీ ద్వారా దరఖాస్తు చేసుకున్న 15 పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడి, వడ్డీ రాయితీలను మంజూరు చేశారు. పి ఎం ఈ జి పి, పీఎం విశ్వకర్మ పథకాల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎం) రమణయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐఐసీ డి జెడ్ ఎం శ్రీకాంతమ్మ, ఏపీపీసీబీ అధికారులు, డిపిఓ సత్యనారాయణ, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు అందించండి జిల్లాలోని పరిశ్రమలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధులతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ పరిశ్రమల మేనేజర్లు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో త్రాగునీటి సమస్య పరిష్కారం, చెత్త సేకరణ ప్రక్రియ మెరుగుదల, రైతు బజార్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ హాస్టళ్లకు ప్రహరీ గోడల నిర్మాణం, అంగన్వాడీ స్కూళ్ల భవన నిర్మాణాలకు సహకరించాలని సూచించారు. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యాజమాన్యాలను ఆదేశించారు.పర్యాటక రంగ అభివృద్ధికి తోడ్పాటునందించడంతో పాటు, పండ్ల తోటల దిగుబడిని పెంచేందుకు ఒక ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్ కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ వెంకటసుబయ్య, డీఎస్డీవో హరికృష్ణ జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్‌ను ఆహ్వానించిన విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, మార్చి 25 ప్రభాతవార్త

జెఎన్‌టియుఏ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను విసి సుదర్శన్‌రావు గౌరవపూర్వకంగా ఆహ్వానించారు. జెఎన్‌టియుఏ 15వ వార్షికోత్సవం ఏప్రిల్ 6న నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రికను అందించి విసి సుదర్శన్‌రావు ఆహ్వానించారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావు చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు.

గవర్నర్‌ను ఆహ్వానిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

వేటగాడి వలలో చిక్కుకున్న రెండు చిరుత కూనలు
ఒకటి మృతి మరొకటి తల్లి చెంతకు

కళ్యాణదుర్గం మార్చి 25 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండల పరిధిలోని చాపిరి గ్రామం సమీప కొండ ప్రాంతంలో వేటగాళ్లు కుందేళ్ళ కోసం వేసిన వలలో రెండు చిరుత కూనలు చిక్కాయి. వీటిలో ఒక కూన మెడకు వల లోని ఇనుపతీగలు చుట్టుకుని ఊపిరాడక మృతి చెందగా, మరొక చిరుతకోనను తల్లి చిరుత తీసుకువెళ్లి నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు తెలపడంతో వారు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తల్లిదండ్రుల కదిలికలపై నిఘా ఉంచారు. ఈ సందర్భంగా స్థానిక అటవీ శాఖ అధికారి రామ చంద్రుడు ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రాత్రి సమయంలో కళ్ళు తీరుతా తన మృతి చెందిన చిరుత పూన కోసం సంఘటన ప్రాంతానికి వచ్చి వెళ్లినట్లుగా దృశ్యాలు రికార్డు అయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ చేసి చిరుత కూన మృతికి కారణాలు అధ్యయనం చేసి చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి రామ చంద్రుడు మాట్లాడుతూ కళ్యాణ దుర్గం ప్రాంతంలో దట్టమైన అడవులు లేకపోయినా కొండ ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా కొండ ప్రాంతాలలో చిన్న చిన్న గులాబీ గుహలు కూడా ఉండటంతో వాటిలో వన్యప్రాణులు సంతరి స్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంవత్సర కాలంలో కళ్యాణదుర్గం ప్రాంతంలో చిరుత పులుల దాడుల్లో 42 సంఘటనలు చోటుచేసుకు న్నాయని వాటిలో గొర్రెలు మేకలు ఆవులు లాంటి పశువులు చిరుతల దాడిలో మరణించినట్లు తెలిపారు. కొండ ప్రాంతాలలో సంచరిస్తున్న చిరుతలకు ఆహారం, నీరు దొరకక పోవడంతో జనావాసాల్లోకి వస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. దీంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో కూడా వన్యప్రాణులు సంచరించే ప్రాంతాలలో నీటి గుంతలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వన్యప్రాణులకు ఆహారంలో ఉపయోగపడేందుకు పండ్లు ఫలసాయం ఇచ్చే చెట్లను పెంచుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ అప్పుడప్పుడు చిరుతలు, ఎలుగుబంట్లు జనావాసాలలోకి వస్తున్నాయని ప్రజలు తమకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏది ఏమైనా వన్యప్రాణులను సంరక్షించడం అందరి బాధ్యతగా సూచించారు.

: వేటగాడి వలలో చిక్కుకున్న చిరుత కూనలు

మృతి చెందిన చిరుత కూన



అటవీ శాఖ అధికారి రామ చంద్రుడు

ఎఫ్‌సిఆర్ రెన్యూవల్‌పై ఆర్డిటి పాఠశాలలో సంబరాలు
- విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మార్చి 25 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలకు జీవనాడి అయిన ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్దరణ చేయడంపై కదిరి రూరల్ పరిధిలోని మొటుకుపల్లి సమీపంలో ఉన్న ఆర్డిటి పాఠశాలలో బుధవారం ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో ఇచ్చిన పాదయాత్ర మే రకు ఐటి శాఖ మంత్రి నారాలోకేష్ ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ అయిందన్నారు. మంత్రి నారాలోకేష్ నిరంతర కృషి ప్రత్యేక చొరవతోనే ఎఫ్‌సిఆర్ఏ సమస్య పరిష్కారం అయిందన్నారు. ఆర్డిటి ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 5 దశాబ్దాలుగా సేవలు అందిస్తోందని, విద్య, వైద్యం, రైతాంగానికి, మహిళ సంక్షేమ సాధి కారత కొరకు ఇలాంటి అన్ని రంగాల్లో విశేష సేవలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఆర్డిటి అందించిన సేవలకు కూటమి ప్రభుత్వ నాయకులు భరోసా నిస్తూ కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ జరిగిందన్నారు. పేదల కోసం సేవలు అంది స్తున్న ఆర్డిటి సంస్థ మళ్లీ తన కార్యక లాపాలను యదావిధిగా కొనసాగించేలా చేయడం కూటమి ప్రభుత్వా నికి సాధ్యమైందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు నియోజ కవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

గ్రామీణ ఉపాధి హామీ పథకంపై అనంతలో సిపిఐ పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి.... సిపిఐ నాయకులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కే .రామకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ భారతదేశంలో పేదరిక నిర్మూలనకు, వలసల నివారణకు వెన్నెముకగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానాలు , నిధుల కేటాయింపులో మార్పుల వల్ల కూలిలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ నిష్పత్తిలో వచ్చిన మార్పులు క్షేత్రస్థాయిలో కూలీలకు శాపంగా మారే ప్రమాదం ఉందని, గతంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ కూలీలకు కనీసం 100 రోజుల పని దినాల హామీ ఉండేదన్నారు. పథకానికి అయ్యే ఖర్చులో దాదాపు 90 నిధులను కేంద్రమే భరించేదని, దీనివల్ల రాష్ట్రాలపై ఆర్థిక భారం తక్కువగా ఉండి, పనులు వేగంగా సాగేవన్నారు. కరువు కాలంలో లేదా వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ పథకం కూలీలకు ఒక రక్షణ కవచంలా పనిచేసేదని, వీబీ జీరాంజీ పేరుతో ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి మునుపటి 90:10 నిష్పత్తికి భిన్నంగా, ఇప్పుడు కేంద్రం తన వాటాను 60 కి తగ్గించి, రాష్ట్రాలు 40 భరించాలని నిబంధన విధించడం అత్యంత ఆందోళనకరం అన్నారు. ఇప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది మోయలేని భారమని, రాష్ట్రాలు తమ వాటా నిధులను సకాలంలో విడుదల చేయలేకపోతే, ఆ మేరకు పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు తగ్గడం వల్ల గ్రామాల్లో మంజూరయ్యే పనుల సంఖ్య తగ్గుతుందని. ఫలితంగా కూలీలకు గతంలో లాగా పని దినాలు లభించక పోవడమే కా నిధుల కొరత సాకుతో వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం ప్రధాన ఉద్దేశం గ్రామాల నుంచి పట్టణాలకు వలసలను ఆపడం. కానీ, కొత్త విధానంలో నిధుల కొరత వల్ల పని దొరకని పరిస్థితి ఏర్పడితే, కూలీలు మళ్లీ జీవనోపాధి కోసం నగరాలకు వలస వెళ్లక తప్పదని ఇది గ్రామీణ కుటుంబాల చిన్నాభిన్నానికి దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు నిత్యావసర ధరలు పెరుగుతుంటే, మరోవైపు కూలీలకు అందాల్సిన ప్రభుత్వ సాయం తగ్గించడం అన్యాయమని, కేంద్ర ప్రభుత్వం కేవలం 60 శాతం నిధులు మాత్రమే ఇస్తామని చెప్పడం ద్వారా తన బాధ్యత నుండి తప్పుకుంటున్నట్లు కనిపిస్తోందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలక ముందే ప్రభుత్వం ఈ నిధుల నిష్పత్తిని పునఃసమీక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాడ్ చేశారు. ఈ నేపథ్యంలోనే పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10,11,12 తేదీలలో జరిగే పాదయాత్రలలో సీపీఐ జాతీయ,రాష్ట్ర పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యే ఈ పాదయాత్రలను వేలాదిగా పాల్గొని, జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీ. జగదీశ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి పి నారాయణస్వామి, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం వేమయ్య, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శులు చిరుతల మల్లికార్జున, రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ కాటమయ్య ,జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

పప్పుశనగ, కందుల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

తాడిపత్రిటౌన్, మార్చి 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన పప్పుశనగ, కందుల కొనుగోలు కేంద్రాలను బుధవారం జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, బిల్లింగ్ విధానం, రైతులకు చెల్లింపులు, క్యూఆర్ కోడ్ ట్యాగింగ్, హమాలీ చార్జెస్ తదితర వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని జెసి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, తహశీల్దార్ సోమశేఖర్, మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు, సిఎస్‌డిటి మల్లేష్, యర్రగుం ట పల్లి పిఏసి ఎస్ సీఈఓ రామ్‌నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ కార్య దర్శి రంగనాథ, సూపర్‌వైజర్ రామచంద్రుడు, రైతులు పాల్గొన్నారు

హెచ్.పి గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ : తాడిపత్రి పట్టణంలోని హెచ్.పి గ్యాస్ ఏజెన్సీని బుధవారం జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తనిఖీ చేశారు. హెచ్.పి.సి.ఎల్ గ్యాస్ ఏజెన్సీకి సంబంధించి వేజ్ ఎంటర్‌ప్రైజెస్‌ను తనిఖీ చేసి, రిజిస్టర్స్‌ను పరిశీలించారు. ఏజెన్సీలో గత 15 రోజుల నుంచి ఎన్ని బుకింగ్‌లు, డెలివరీలు జరిగాయి, బ్యాక్లాగ్‌ల గురించి జెసి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్యాస్ సరఫరాను సజావుగా చేపట్టాలని సూచిం చారు. అనం తరం పట్టణంలోని బుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. అనంతరం పెద్దపప్పూరు మండలంలోని జోడిధర్మా పురం గ్రామంలో పెట్రోల్ బంక్ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సోమశేఖర్, సిఎస్‌డిటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్



గ్యాస్ ఏజెన్సీలో తనిఖీలు చేస్తున్న జెసి

సామాన్యుడికి చుక్కలు..పక్కదారిలో పరుగులు

మొదటిపేజీ తరువాయి....వైనంపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. రాయలచెరువు– యాడికి మధ్యన వాహనాల నుంచి గృహ వినియోగ సిలిండర్లను బ్లాక్‌మార్కెట్‌లో విక్రయిస్తున్నా పట్టించుకునేనా థుడే లేరు. గోదాముల్లో తనిఖీలు చేయకపోవడంతో అడ్డదారిలో తరలింపు ఆగడం లేదు. బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న తీరును పట్టించుకోని అధికారులు వాణిజ్య సిలిండర్ల స్థానంలో గృహ వినియోగ సిలిండర్లను వినియోగిస్తున్న చిరు వ్యాపారులపై దాడులు చేయడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాపారులు విమర్శిస్తున్నారు. వాణిజ్య సిలిండర్లు సరఫరా చేయక, గృహ సిలిండర్లు వినియోగించనీయక మేమెలా బతికేది, మా కుటుంబాలను ఎలా పోషించుకునేదని హోటళ్లు, చిరు వ్యాపారులు వాదిస్తున్నారు. కొందరు అధికారులు, డీలర్లు, డెలివరీ సిబ్బంది కలసి వినియోగదారులను పావులు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.



సిలిండర్లు అందుబాటు లో లేక కట్టెలతో కట్‌లెట్ తయారీ

వాణిజ్యం అందక..కట్టెల పొయ్యితో తప్పని చిరుతిండ్ల తయారీ